జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 328 విశాఖపట్నం | బుధవారం 26 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# ఇండియన్ ముజాహిద్దీన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాలోనూ ఇండియా పేరుంది: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ఇటీవల విపక్ష పార్టీలు తమ కూటమి పేరును ఇండియాగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇండియా అంటే ఇండియన్ నేషనల్ డెవలప్మెంటల్ ఇన్క్లూజివ్ అలియన్స్. మొత్తం 26 విపక్ష పార్టీల కలయికే ఇండియా అని ఇటీవల జరిగిన బెంగుళూరు భేటీలో కాంగ్రెస్ నేత ఖర్గే పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే కొత్తగా ఏర్పడిన ఇండియా కూటమిని ప్రధాని మోదీ(%ూవీ వీశీఎఱ%) తీవ్రంగా విమర్శించారు.

విపక్ష పార్టీలు దిశానిర్దేశం లేకుండా ఉన్నాయన్నారు. ఇండియన్ ముజాహిద్దిన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల్లోనూ ఇండియా పేరు ఉందని మోదీ ఆరోపించారు. ఇంతగా దిశలేని విపక్షాన్ని ఎప్పుడూ చూడలేదని ప్రధాని మోదీ ఇవాళ జరిగిన బీజేపీ భేటీలో పేర్కొన్నారని సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ తెలిపారు.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఈస్ట్ ఇండియా కంపెనీ లాంటి పార్టీలను కూడా విదేశీయులు ప్రారంభించినట్లు ప్రధాని మోదీ విమర్శించారు. దేశం పేరును వాడుకుని ప్రజల్ని తప్పుదోవ పట్టించలేరని ప్రధాని ఆరోపించారన్నారు. ఓడిపోయి, అలసిపోయి, ఆశలేని పార్టీలుగా విపక్షాలు మిగిలిపోయినట్లు ప్రధాని పేర్కొన్నారు.




# 11 ఆహార శుద్ధి పరిశ్రమలకు వర్చువల్‌గా సీఎం జగన్ శ్రీకారం



అమరావతి: రైతులు పండించిన పంట ఉత్పత్తులకు అదనపు విలువ చేకూర్చడం ద్వారా వాటికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది.

ఇందులో భాగంగా రూ.1,719 కోట్లతో తలపెట్టిన 11 ఆహారశుద్ధి ప్రాజెక్టులకు మంగళవారం ఉదయం వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆరు యూనిట్లకు ప్రారంభోత్సవం, ఐదు యూనిట్లకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, ఆర్బీకేల ద్వారా రైతుల ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఇవ్వని పంటలకు కూడా కనీస మద్దతు ధర ఇస్తున్నామని పేర్కొన్నారు. "ప్రతి ఏడాది ధరల స్థిరీకరణ నిధి ద్వారా రూ.3వేల కోట్లు కేటాయిస్తున్నాం. ధర్మవరంలో వేరుశెనగ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మిల్లెట్స్‌కు ఎంఎస్‌పీ అందించాం. మిల్లెట్స్‌లో 13 సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి" అని సీఎం చెప్పారు.

ఏటా 3.14 లక్షల టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్ల ద్వారా 925 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలుగుతుండగా.. 40,307 మంది రైతులకు మేలు జరగనుంది. వీటితోపాటు ఆర్బీకేలకు అనుబంధంగా నిర్మించిన 421 కలెక్షన్ సెంటర్లు, 43 కోల్డ్ రూమ్స్‌ను ముఖ్యమంత్రి రైతులకు అంకితం చేశారు. ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం అవసరమైన ముడిసరుకును రైతుల నుంచి సేకరించే సందర్భంగా వారికి ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు మించి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఆరు ప్రాజెక్టుల్లో నాలుగు టమాటా విలువ ఆధారిత యూనిట్లు, ఒక మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్, ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలు ఉన్నాయి.

ఆపరేషన్ గ్రీన్స్ కింద ఒక్కొక్కటి రూ.5.5 కోట్లతో అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం తుమ్మగుంటపల్లి, చిత్తూరు జిల్లా గంగవరం మండలం పత్తికొండ, బైరెడ్డిపల్లి మండలం చప్పిడిపల్లి, సోమల మండలం కామిరెడ్డివారిపల్లెల్లో నాలుగు టమాటా విలువ ఆధారిత యూనిట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో యూనిట్ సామర్థ్యం ఏడాదికి 3,600 టన్నులు. ఒక్కో యూనిట్‌లో 15 మంది చొప్పున నాలుగు యూనిట్ల ద్వారా 60 మందికి ఉపాధికి లభిస్తుంది. 2,414 మంది రైతులకు లబ్ధి కలుగుతుంది.

విజయనగరంలో రూ.4 కోట్లతో నిర్మించిన ఆరోగ్య మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సీఎం ప్రారంభించారు. ఏటా 7,600 టన్నుల ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ద్వారా రాగిపిండి, మిల్లెట్ చిక్కీలు, బిస్కెట్లు, సేమ్యా తయారు చేస్తారు. 20 మందికి ఉపాధికి లభిస్తుంది. ఇక్కడ విశేషమేమిటంటే ఈ యూనిట్ నిర్వహణ కోసం వెయ్యిమంది రైతులతో ఏర్పడిన ఆరోగ్య మహిళా రైతు ఉత్పత్తిదారుల్లో సభ్యులంతా మహిళలే. యూనిట్‌ను నిర్వహించేది, పనిచేసేది అందరూ మహిళలే.

కర్నూలు జిల్లాలో ఉల్లి విలువ ఆధారిత ఉత్పత్తుల కోసం ఒక్కో యూనిట్ రూ.లక్ష చొప్పున రూ.కోటితో 100 సోలార్ డీహైడ్రేషన్ యూనిట్లు (సూక్ష్మ పరిశ్రమలు) ఏర్పాటు చేశారు. ఒక్కో యూనిట్ ఆరుటన్నుల చొప్పున ఏటా మొత్తం ఆరువేల టన్నుల ఉల్లిని ప్రాసెస్‌చేసే సామర్థ్యం ఈ యూనిట్లకు ఉంది. సీఎం ప్రారంభించనున్న వీటిద్వారా 100 మందికి ఉపాధి లభించనుండగా 500 మంది ఉల్లి రైతులకు లబ్ధిచేకూరనుంది.

**భారీ చాక్లెట్స్ పరిశ్రమ సహా ఐదింటికి భూమిపూజ**

మరోవైపు రూ.1,692 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఐదు ఆహారశుద్ధి పరిశ్రమలకు సీఎం వైఎస్ జగన్ భూమిపూజ చేశారు. వీటిలో చాక్లెట్ల కంపెనీ, వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్, మూడు టమాటా ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. వీటిద్వారా 745 మందికి ఉపాధి లభించనుండగా, 36,588 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

వీటిలో ప్రధానమైది మాండలిజ్ చాక్లెట్ కంపెనీ యూనిట్. బిస్కెట్లు, చాక్లెట్ల తయారీలో ప్రపంచంలోనే ప్రముఖ కంపెనీల్లో ఒకటైన మాండలిజ్ కంపెనీ రూ.1,600 కోట్లతో శ్రీసిటీలో అతిపెద్ద చాక్లెట్ల తయారీ కంపెనీ నిర్మిస్తోంది. ఏటా 2.20 లక్షల టన్నుల కోకోవా ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశ్రమ ద్వారా 500 మందికి ఉపాధి లభిస్తుంది. 18 వేలమంది రైతులకు లబ్ధి కలుగుతుంది.

సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామం వద్ద 11 ఎకరాల్లో రూ.75 కోట్లతో వేరుశనగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ వేరుశనగ నూనె, పీనట్ బటర్, చిక్కీ, రోస్టెడ్ సాల్టెడ్ పీనట్స్ తయారు చేస్తారు. ఏటా 55,620 టన్నుల వేరుశనగను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటవుతున్న ఈ యూనిట్ ద్వారా 200 మందికి ఉపాధి లభిస్తుంది.

# ఏ ఊరు వెళ్లినా ముందు అవే కనిపిస్తాయి: లోకేష్

సంతనూతలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గంలో 165వ రోజు యువగళం పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. సంతనూతలపాడు శివారు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్రకు దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలనుంచి అపూర్వ స్పందన లభించింది. బైక్ మెకానిక్‌లతో సమావేశమైన యువనేత వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ బైక్ మెకానిక్ ల తరహాలో దుస్తులు ధరించడం విశేషం.



సంతనూతలపాడు నుంచి ప్రారంభమైన పాదయాత్ర... ఎండ్లూరు, పేర్నమిట్ట మీదుగా ఒంగోలు శివారు పాలకేంద్రం విడిది కేంద్రానికి చేరుకుంది.

పేదరికం లేని రాష్ట్రం టీడీపీ లక్ష్యం. స్వయం ఉపాధికి పెద్ద పీట వేస్తాం. ఏ ఊరు వెళ్ళినా ముందు కనపడేది మెకానిక్ షెడ్లే. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా బైక్ మెకానిక్స్ కి నైపుణ్య శిక్షణ ఇస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బైక్ మెకానిక్స్ ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటాం.

బైక్ మెకానిక్స్ సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసే అంశంపై పార్టీ పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. కొన్ని లక్షల మంది ఆధారపడిన బైక్ మెకానిక్ రంగాన్ని టీడీపీ ప్రభుత్వం ఆదుకుంటుంది.

చెయ్యాల్సిన సరదా పనులన్నీ చేశాను!

నేను చిన్నప్పుడు కారు కూడా తయారు చేశాను. నాకు ఒక మెకానిక్ ఫ్రెండ్ ఉంటే అతని దగ్గర బైక్ ఇంజిన్ తీసుకొని ఇద్దరు ప్రయాణం చేసేలా కారు రూపొందించాను.


## మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఐదుగురు కార్మికుల మృతిపై పవన్ కల్యాణ్ స్పందన

సూర్యాపేట : తెలంగాణలోని సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు వద్ద ఉన్న మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఇవాళ విషాద ఘటన చోటుచేసుకుంది. కాంక్రీట్ పనులు జరుగుతున్న సమయంలో లిఫ్ట్ కూలిపోవడంతో ఐదుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.




ఈ దుర్ఘటనపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్పందించారు. మై హోమ్ సంస్థకు చెందిన సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో ఐదుగురు వలస కార్మికులు మృతి చెందడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. 500 అడుగుల ఎత్తులో కాంక్రీట్ పనులు జరుగుతుండగా లిఫ్ట్ కూలిపోయి, ఈ ప్రమాదం జరిగినట్టు మీడియా ద్వారా తెలిసిందని వెల్లడించారు.

బాధిత కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు న్యాయబద్ధమైన ఆర్థిక పరిహారాన్ని అందించాలని పవన్ కల్యాణ్ సూచించారు. కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పాటించడం, ఆ ప్రమాణాలను సంబంధిత శాఖలు పర్యవేక్షిస్తుండాలన్న అవసరాన్ని ఈ ఘటన చాటిచెబుతోందని పేర్కొన్నారు. పొట్టకూటి కోసం రాష్ట్రాలు దాటి వస్తున్న కార్మికుల జీవితాలకు ప్రభుత్వాలు, కర్మాగారాల యాజమాన్యాలు భరోసా కల్పించాలని సలహా ఇచ్చారు.



# టైపింగ్ టెస్ట్ స్థానంలో ఇకపై కంప్యూటర్ నైపుణ్య పరీక్ష : జి ఒ జారీ చేసిన ప్రభుత్వం...





విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో నియమితులయ్యే టైపిస్టులకు టైపింగ్ అర్హత స్థానంలో కంప్యూటర్ నైపుణ్య పరీక్షను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒక జి ఒ ను కూడా విడుదల చేసింది. పలు సంఘాలు, ఉద్యోగులు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం నిర్ణయం పట్ల ఎ పి టైపిస్టులు, స్టెనోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ గోపాల్ కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైపిస్టుల సర్వీస్ ను రెగ్యులర్, ప్రొబేష నరీ చేసే సమయంలో కంప్యూటర్ పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుందన్నారు. సంఘం రాష్ట్ర నాయకుల కృషితో టైపిస్టులు, స్టెనోగ్రాఫర్లకు ప్రత్యేక వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లా సంఘం అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ నైపుణ్యపరీక్షను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అన్నారు. జూన్ నెలలో ఆఫీస్ సబార్డినేట్లు 8 మందికి టైపిస్టులుగా ఉద్యోగోన్నతి జిల్లా టైపిస్టులు, కల్పించడంతోపాటు కారుణ్య నియామక విధానంలో12 మందిని జడ్పీ ఛైర్పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో మోహన్రావు నియమించారన్నారు. జిల్లాలోఇన్చార్జి టైపిస్టులకు పదోన్నతి కల్పించాలని 2018నుంచి పోరాటం చేయగా నలుగురు ఆఫీస్ సబార్డినేట్లను టైపిస్టులుగా ఉద్యోగోన్నతి కల్పించారన్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల సంఘం నాయకులు బి.సి. శంకర్నాయక్, బి. సురేష్ బాబు, చంద్రశేఖర్, వాణి, సూరిబాబు,టైపిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

# కృష్ణాలో పెరిగిన వరద



అమరావతి/హొళగుంద (కర్నూలు)/శ్రీశైలం ప్రాజెక్ట్: పశ్చిమ కనుమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా నదిలో ఎగువన వరద ఉద్ధృతి పెరుగుతోంది. సోమవారం ఆల్మట్టి డ్యామ్‌లోకి 1,14,445 క్యూసెక్కులు చేరుతుండటంతో నీటి నిల్వ 64.41 టీఎంసీలకు చేరుకుంది. దాంతో ఆల్మట్టి డ్యామ్ సగం నిండినట్లయింది. మరో 65 టీఎంసీలు చేరితే డ్యామ్ పూర్తిగా నిండిపోతుంది. మహారాష్ట్ర, కర్ణాటకలో సోమవారం విస్తారంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో ఆల్మట్టిలోకి మంగళవారం వరద ఉద్ధృతి మరింత పెరగనుంది.

ప్రస్తుతం ఆల్మట్టిలో విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు వదులుతున్న జలాలకు.. స్థానికంగా కురిసిన వర్షాలు తోడవుతుండటంతో నారాయణపూర్ డ్యామ్‌లోకి 13,675 క్యూసెక్కులు చేరుతున్నాయి. దాంతో ఆడ్యామ్‌లో నీటి నిల్వ 19.09 టీఎంసీలకు చేరుకుంది. డ్యామ్ నిండాలంటే ఇంకా 18 టీఎంసీలు అవసరం. ఇక జూరాల ప్రాజెక్టులోకి 26,244 క్యూసెక్కులు చేరుతుండగా.. నీటి నిల్వ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో విద్యుదుత్పత్తి చేస్తూ 33,235 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం డ్యామ్‌లోకి సోమవారం సాయంత్రం 6 గంటలకు 4,045 క్యూసెక్కులు చేరుతుండటంతో నీటి నిల్వ 35.47 టీఎంసీలకు చేరుకుంది.

మూసీ ప్రవాహంతో నాగార్జునసాగర్‌కు దిగువన వరద స్థిరంగా కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టులోకి 8,532 క్యూసెక్కులు చేరుతుండటంతో నీటి నిల్వ 18.73 టీఎంసీలకు చేరుకుంది. మున్నేరు, వాగులు, వంకల నుంచి ప్రకాశం బ్యారేజ్‌లోకి 10,917 క్యూసెక్కులు చేరుతుండగా.. కృష్ణా డెల్టాకు 7,785 క్యూసెక్కులను విడుదల చేస్తూ మిగులుగా ఉన్న 3,132 క్యూసెక్కులను అధికారులు సముద్రంలోకి వదిలేస్తున్నారు.

తుంగభద్ర డ్యాంకు భారీగా వరద

కృష్ణా నది ప్రధాన ఉపనది తుంగభద్రలో వరద ప్రవాహం జోరందుకుంది. తుంగభద్ర డ్యాంలో నీటి నిల్వ 30 టీఎంసీలను దాటింది. సోమవారం ఉదయం 64,023 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. నీటి చేరిక ఇలాగే ఉంటే నెలాఖరు నాటికి డ్యాం నిండి ఎల్ఎల్‌సీ కింద వరి సాగుకు అవకాశం కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

శివమొగ్గ, ఆగుంబే, వరనాడు, తీర్థనహళ్లి తదితర డ్యాంల ఎగువ ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో వరద నీరు చేరికపై వారు నమ్మకంగా ఉన్నారు. ప్రస్తుతం దిగువ కాలువకు తాగునీటి అవసరాలకు బోర్డు అధికారులు ఈ నెల 28 తర్వాత నీటిని విడుదల చేయనున్నారు. తుంగభద్ర డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 1,633 అడుగులు కాగా సోమవారం ఉదయం 1,602.84 అడుగులకు చేరుకుంది. అలాగే పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా ప్రస్తుతం 30 టీఎంసీల నిల్వ ఉంది.

# అక్కచెల్లెమ్మలకు విలువైన స్థిరాస్తి



అమరావతి: నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇంటి స్థలం, ఇంటి రూపంలో పేద అక్కచెల్లెమ్మల చేతిలో ప్రాంతాన్ని బట్టి రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల విలువైన స్థిరాస్తిని పెడుతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ పథకం కింద 30.75 లక్షల మందికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామన్నారు.

వివిధ దశల్లో 22 లక్షల గృహాలు నిర్మాణాల్లో ఉన్నాయని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షల మేర ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. సీఆర్డీయేలో పేదల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా సోమవారం వెంకటపాలెంలో నిర్వహించిన సభలో లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాలను సీఎం జగన్ అందించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..

సంతోషంగా స్వీకరిస్తున్నాం..

సీఆర్‌డీఏలో 50,793 మంది అక్కచెల్లెమ్మల పేరిట ఇళ్ల స్థలాలిచ్చాం. ఈ రోజు గృహ నిర్మాణాలను ప్రారంభిస్తున్నాం. ప్రభుత్వమే ఇళ్లను నిర్మించి ఇవ్వాలని అత్యధికంగా ఆప్షన్-3 ఎంపిక చేసుకున్నారు. వారి నిర్ణయానికి అనుగుణంగా మన ప్రభుత్వం ఇళ్ల నిర్మాణ బాధ్యతను సంతోషంగా స్వీకరిస్తోంది. సీఆర్డీఏ ప్రాంతంలో గజం స్థలం కనీసం రూ.15 వేలు ఉంది.

ఈ లెక్కన పేద మహిళలకు ఇచ్చిన స్థలం విలువే రూ.7.50 లక్షలు ఉంటుంది. మరో రూ.2.70 లక్షలు వెచ్చించి ఇళ్లను నిర్మిస్తున్నాం. మౌలిక వసతుల కోసం ప్రతి ఇంటి మీద మరో రూ.లక్ష పైచిలుకు ఖర్చు చేస్తున్నాం. ఇంటి నిర్మాణం పూర్తయ్యే సరికి ఈ ఆస్తి విలువ కనీసం రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పలుకుతుంది.

అన్ని సదుపాయాలతో..

మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల పరిధిలో 1,400 ఎకరాల్లో 25 లేఅవుట్లను అభివృద్ధి చేసి 50,793 మంది పేదలకు ఇళ్ల స్థలాలతోపాటు ఇళ్లను నిర్మించే బాధ్యత తీసుకుంటున్నాం. ప్రతి లేఅవుట్ వద్దకు అక్కచెల్లెమ్మలను తీసుకుని వెళ్లి ఇళ్ల పత్రాలిచ్చి ఆ ఇంటి స్థలంలో ఫొటోలు తీసి జియో ట్యాగింగ్ చేశాం. సీఆర్డీఏ పరిధిలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నాం. లేఅవుట్ల అభివృద్ధిలో భాగంగా ల్యాండ్ లెవలింగ్, ప్లాట్ల సరిహద్దు రాళ్లు కూడా పాతాం. దీనికోసం ఇప్పటికే రూ.56 కోట్లు ఖర్చు చేశాం.

ఇళ్ల నిర్మాణం కోసం రూ.1,370 కోట్లు ఖర్చు చేస్తున్నాం. లేఅవుట్‌లలో నీటి సరఫరా కోసం రూ.32 కోట్లతో టెండర్లు ఖరారయ్యాయి. విద్యుత్ కనెక్షన్ కోసం రూ. 326 కోట్లు, అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి మరో రూ.8 కోట్లతో పనులకు శ్రీకారం చుడుతున్నాం. పేదల ఇళ్లు నిర్మించే కాలనీల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, స్కూళ్లు, షాపింగ్‌మాల్స్, పార్కులు వస్తాయి. మిమ్మల్నందరినీ ఆయా సచివాలయాల సిబ్బంది, వలంటీర్లతో మ్యాపింగ్ చేశారు. కౌంటర్లలో మీ ఇంటికి సంబంధించిన పత్రాలు మీ చేతుల్లో పెడతారు. ఇందుకోసం 25 కౌంటర్లు ఏర్పాటు చేశాం.

ఏ ప్రభుత్వమూ చేయనంతగా

గత నాలుగేళ్లలో ఏ ప్రభుత్వమూ చేయనంత మంచిని మీ బిడ్డ చేసి చూపించాడు. పిల్లల చదువులు, అవ్వాతాతల సంక్షేమం, వివక్షకు తావులేకుండా సేవలు, ఆర్బీకేల ద్వారా రైతన్నలకు దన్నుగా నిలిచాం. గ్రామాల్లో విలేజ్ క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్.. ఇలా వైద్య ఆరోగ్య సేవలలో ఎన్నో సంస్కరణలు చేపట్టాం. ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మార్చడంతో పాటు ఏకంగా 17 కొత్త వైద్య కళాశాలలను తీసుకొస్తున్నాం.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిని పెంచి ఆరోగ్య ఆసరాను అమలు చేస్తున్నాం. వైద్య ఆరోగ్యసేవల్లో, అక్కచెల్లెమ్మల సాధికారతలో, పెద్ద ఎత్తున పేదల ఇళ్ల నిర్మాణం, సామాజిక వర్గాల సంక్షేమం, ప్రాంతాల సంక్షేమం, డీసెంట్రలైజేషన్, పోర్టులు.. ఇలా ఏ అంశాన్ని తీసుకున్నా గతంలో ఏ ప్రభుత్వమూ చేయనంత మంచిని చేశాం.

# దర్యాప్తు సంస్థల చరిత్రలోనే వివేకా కేసు మచ్చుతునక

వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు జరిపిన తీరు అత్యంత దారుణమని సజ్జల రామకృష్ణా రెడ్డి ఆరోపించారు. దర్యాప్తు సంస్థల చరిత్రలోనే వివేకా కేసు మచ్చుతునక అని అన్నారు.

వివేకా హత్య కేసులో టీడీపీకి చెందిన కొన్ని మీడియా సంస్థలు విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని.. సీబీఐ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థ కూడా చెత్తగా విచారణ చేస్తుంది అనటానికి వివేకా కేసు చరిత్రలో ఉదాహరణగా నిలిచిపోతుందని సజ్జల పేర్కొన్నారు. మెడకాయ పై తలకాయ ఉండే ఎవరైనా.. ఎన్నికల ముందు పార్టీ నేత వివేకా చనిపోతే నష్టపోయేది వైసీపీనే అని అర్థం



అవుతుందని అన్నారు. తమ కార్యకర్తలు డీమోరలైజ్ అయితే చంద్రబాబుకు ఉపయోగం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ మాత్రం ఇంగిత జ్ఞానం సీబీఐకి లేకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. మరోవైపు సీబీఐ మాత్రం టీడీపీ కోణాన్ని బుల్‌డోజ్ చేసుకుంటూ వస్తోందని సజ్జల ఆరోపించారు.

వ్యవస్థల్లో చంద్రబాబు వైరస్ లా పాకిపోయి ఉన్నాడని సజ్జల దుయ్యబట్టారు. ఇంత విచిత్రమైన కేసు ఎక్కడా ఉండదని విమర్శించారు. వివేకా హత్య వల్ల నష్టం ఎవరికో చిన్న పిల్లాడిని అడిగినా చెప్తారని.. వ్యవస్థలను ప్రభావితం చేయడం వల్లే దర్యాప్తు ఇలా జరిగింది అని సజ్జల పేర్కొన్నారు. వివేకా హత్య కేసు ఆధారాలను సీబీఐ ఏం చేసిందని ప్రశ్నించారు. కథలో మలుపులకు తగ్గట్లు సునీత అదనపు సమాచారం పేరుతో ఇస్తూనే ఉన్నారని.. గూగుల్ టేక్ అవుట్ విచారణకు పనికి రాదని సీబీఐకి ఇప్పుడు అర్థమైంది అని సజ్జల పేర్కొన్నారు.

# మాదిగలంతా రుణపడి ఉంటారు.. ఆ కేసుల మాఫీకి సీఎం అంగీకారం



విజయవాడలోని స్వరాజ్య మైదానంలో డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహం నిర్మాణ పనులను మంత్రి ఆదిమూలపు సురేష్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

అంబేద్కర్ విగ్రహం పనులు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఫినిషింగ్ పనులు చివరి దశకు వచ్చినట్లు ఆయన అన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అతిపెద్ద ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని.. అతి త్వరలోనే అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా దేశం నలుమూలల నుంచి అంబేద్కర్ విగ్రహం చూసేందుకు పర్యాటకులు రావడం ఖాయమని ఆయన అన్నారు.

దళితులకు సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనపై ఎంతో నమ్మకం ఉందని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. నమ్మకంతోనే హృదయాలను గెలవగలమని.. చంద్రబాబులాగా మాటలతో మాయలు చేస్తే ప్రజలు విశ్వసించరని ఆరోపించారు. చంద్రబాబు మాల, మాదిగల మధ్య విభేదాలు సృష్టిస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన సమయంలో కేసులు పెట్టించాడని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీలపై కేసులు పెట్టించిన చంద్రబాబును ఎలా నమ్మాలి అని మంత్రి ప్రశ్నించారు.

వర్గీకరణ కోసం పోరాటం చేసిన సమయంలో పెట్టిన కేసులను ఎత్తేయాలని సీఎం జగన్ ను కోరినట్లు మంత్రి ఆదిమూలపు తెలిపారు. మందకృష్ణ మాదిగతో పాటు మాదిగలందరి పైనా పెట్టిన కేసులు ఎత్తేయాలని వినతిపత్రం ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. గరగపర్రు , లక్ష్మీపురం వంటి ఘటనల్లో ఎస్సీల పై పెట్టిన కేసులను ఎత్తేయాలని కోరమన్నారు. అందుకు కేసులు మాఫీ చేసేందుకు సీఎం అంగీకరించారని మంత్రి తెలిపారు. మాదిగలంతా సీఎం జగన్ మోహన్ రెడ్డికి రుణపడి ఉంటారని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

# మణిపూర్ సంఘటనను ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన,శాంతి యుత ర్యాలీ

చీరాల,జూలై 25, ప్రజాపాలన : దేశంలో ఏరోజు లేనివిధంగా దళితులు,ముస్లిం మైనారిటీ వర్గాలపై దాడులు పెచ్చుమీరి పోయాయని, ఏపీయుడబ్ల్యుజె ప్రతినిధులు టీవీ8 ఎండీ నారాయణం సాయి, కొంద్రు




కిరణ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ సంఘటనలో అరాచక శక్తులు చేస్తున్న దుర్మార్గాలను ఖండిస్తూ, వాటిని ప్రోత్సహిస్తున్న అరాచక శక్తులను తుదముట్టించాలని కోరుతూ, చీరాల జర్నలిస్టుల ఆధ్వర్యం లో, నిరసన ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రంలో, దళితులు ముస్లింలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, శాంతియుత ర్యాలీ ని నిర్వహించారు. ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయంకు, చేరుకుని వినతిపత్రం అందజేశారు. నిరసన ప్రదర్శన, శాంతియుత ర్యాలీలో ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా విలేఖరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా కళాపరిషత్తు పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులుగా బి .ఆర్. సుశీల్ కుమార్.

పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూలై 25 (ప్రజా పాలన ప్రతినిధి) పద్మభూషణ్ గుర్రం జాషువా సంరక్ష కళ పరిషత్ జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకున్న సందర్భంగా జాతీయస్థాయి, జిల్లా స్థాయి




కమిటీలను నియమించుకున్నట్లు అంతర్జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దిటి యోహాన్ తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేట వాస్తవ్యులు బిఆర్ సుశీల్ కుమార్ కి పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులుగా నియమించినట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు బి.ఆర్ సుశీల్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# నందిగామ నియోజకవర్గాన్ని మాలలకు కేటాయిం చాలి జై భీమ్ శ్రీనివాసరావు

నందిగామ జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి నందిగామ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయిన తర్వాతమూడు పర్యాయాలు అయినది మూడు పర్యాయల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారే ఎమ్మెల్యేగా పోటీ చే స్తూ ఉన్నారు అయితే నియోజకవర్గంలో సుమారు 20వేల వరకు ఓటర్లు మాల సామాజిక వర్గానికి చెం దినవారు ఉన్నారని ఈసారి ఎన్నికల్లో అన్ని రాజకీ య పార్టీలు మాలలకు టికెట్ కేటాయించాలని జై భీ మ్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు నియో జకవర్గంలోని ఎస్సీ మాలలకు , ముస్లింలకు అండగా తెలుగు రాజ్యాధికారి సమితి పార్టీ ఉంటుంది :తెలు గు రాజ్యాధికార సమితి పార్టీ అధినేత మరియు ప్ర ముఖ హైకోర్టు న్యాయవాది జై భీమ్ శ్రీని వాస్ తెలి పారు నాలుగుసార్లులో ఒక్కసారైనా ఎస్సీ మాల సా మాజిక వర్గానికి ఎమ్మెల్యే గెలిచి అవకాశం ఇవ్వడం సామాజిక ధర్మం , న్యాయం అని అయన అన్నారు ఎస్సీ మాల సామాజి వర్గానికి అవకాశం కల్పించకుం డా ఉ ంటే ఆ రాజకీయ పార్టీకి భవిష్యత్తు ఉండదని తెలిపారు.

# ట్యాంకర్ మంటలను అగ్నిమాపక సిబ్బంది సహకారంతో అదుపులోకి తెచ్చిన సిఐ నా గేంద్ర కుమార్



కంచికచర్ల జులై 25 ప్రజాపాలన ప్ర తి ని ధి ఇబ్రహీంప ట్ ్ం విటిపిఎస్ న ు ం డి అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీకి వెళ్తున్న ట్యాంకర్ నుంచి కంచికచర్ల వద్దకు రాగానే మంటలు చెలరేగాయి.దీంతో ట్యాంకర్ డ్రైవర్ దిగి పోవడంతో ప్రమాదం తప్పింది.సమాచారం అందుకు న్న నందిగామ రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ సంఘట నా స్థలానికి హుటాహుటిన చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.అగ్నిమాపక సిబ్బం ది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఒంగోలులో ఈనెల 27న జయహో బిసి సభను విజయవంతం చేయండి.- టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి

- యువనేత లోకేష్ సారధ్యంలో బీసీ నేతలతో ఆత్మీయ సభ
- ఇంటికి ఒకరి చొప్పున ఊరు వాడా కదలి రావాలి
- బీసీల సమస్యలు, హక్కుల పై చర్చించుదాం, బీసీల ఆత్మగౌరవాన్ని చాటుదాం



సన్నాహక సమావేశంలో టిడిపి నేతలు

పర్చూరు, జూలై 25, ప్రజాపాలన : ఒంగోలులో ఈనెల 27న యువగళం రథసారథి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సారధ్యంలో జరిగే, ''జయహో బిసి''సభను విజయవంతం చేయాలని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యువనేత నారా లోకేష్ యువగళం పాద యాత్ర నేపధ్యంలో, ఈ నెల 27న ఒంగోలులోని గుంటూరు రోడ్‌లో, ఏ వన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా యువగళం పాదయాత్ర విడిది కేంద్రం వద్ద, సాయంత్రం నాలుగు గంటలకు జయహో బిసి సభ జరుగుతుందన్నారు. బీసీలు ఎదుర్కొంటు న్న సమస్యలు, వాటి పరిష్కారానికి, తెలుగుదేశం పార్టీ బీసీ డిక్లరే షన్, బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ చేసిన కృషి, తదితర అంశాలపై యువ నేత లోకేష్ ఆత్మీయసమావేశం నిర్వహిస్తారని తెలిపారు. తెలుగు దేశం పార్టీ బీసీల పార్టీ అని, బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉన్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పర్చూరు నియోజక వర్గవ్యాప్తంగా, అన్ని గ్రామాల నుంచి బీసీ సభకు, పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటికి ఒకరు చొప్పున ఊరు వాడా, జయహో బిసి సభకు కదలాలన్నారు. బీసీ ఆత్మగౌరవ వేదిక జయహో బిసి సభ అని, యాదవ, రజక,వడ్డెర, నాయిబ్రాహ్మణ, గౌడ, అగ్ని కుల క్షత్రియ, పట్టపు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, బిసి వర్గాల సోదరులందరూ తమ హక్కుల ను కాపాడుకునేందుకు, ఆత్మ గౌరవాన్ని చాటేందు కు తరలి వచ్చి తమ గళాన్ని వినిపించా లన్నారు. తెలుగుదేశం పార్టీ తోనే బీసీల ఐక్యత, బీసీల సమస్యల పరిష్కారం సాధ్య మన్నారు. బీసీ సోదరులకు రాజకీయంగా, తెలుగుదేశం పార్టీ అండగా నిలిచి, బిసి ల ఉన్నతికి తోడ్పడిందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే బీసీ లకు రాజకీ య ప్రాధాన్యం లభించిందన్నారు. అనేకమంది సోదరులను రాజకీయ పదవు లలో, ఉన్నత శిఖరాలకు చేర్చిందన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీ సోదరులే అండ అన్నారు.

- సన్నాహక సమావేశం.

జయహో బీసీ సదస్సు విజయ వంతం కోసం, తెలుగుదేశంపార్టీ బీసీ సంఘాల నేతలు, బీసీ సాధికార అనుబంధ సంఘాల నేతలు సమావే శం నిర్వహించారు. సదస్సు విజయవంతం కోసం పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని నిర్ణయించారు.

# జగ్గంపేట వైసీపీ లో శాసనసభ టికెట్ వేడీ



గోకవరం జులై 25 ప్రజా పాలన రానున్న శాసనసభ ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేయడానికి కొత్త ముఖాలు రంగంలోకి రానున్నాయి. జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబుకు మాజీ మంత్రి తోట నరసింహం మధ్య శాసనసభ్యులు టికెట్ కోసం ఎవరికి వారే జోరుగా ప్రయత్నం చేసుకొనడంతో ఎన్నికల వేడి రాజుకుంది. ఈ ఇరువురి మధ్య శాసనసభ టికెట్ కోసం. జోరుగా ప్రయత్నం చేయడంతో నియోజవర్గంలోని వైసిపి నాయకులు రెండు పార్టీలుగా విడిపోయారు. తోట నరసింహం తన వర్గానికి చెందిన నాయకులతో నియోజవర్గంలో ఆత్మీయ సమ్మేళ్ళనలు నిర్వహిస్తూ ఎక్కడికక్కడ తన పట్టు పెంచుకోవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. తోట నరసింహం ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తూ జ్యోతుల చంటిబాబు వర్గానికి చెందిన వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహిస్తూ తోట నరసింహం పార్టీలో చీలికలకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. తోట, జ్యోతుల వర్గాల మధ్య ఎడతెరిపి లేకుండా ఆరోపణలు చేసుకొనడంతో నియోజకవర్గంలో పార్టీ టికెట్ కోసం కొత్త ముఖాలు వెలుగు చేస్తున్నాయి. జగ్గంపేట జెడ్పిటిసి భర్త, వైసిపి నాయకుడు ఓమ్ని రఘురాం, నియోజవర్గంలో గోకవరం మండలానికి చెందిన న్యాయవాది చింతలపూడి రమేష్ బాబు కూడా వైసిపి టికెట్ కోసం తమ ప్రయత్నాలు సాగిస్తున్నట్లు వదంతులు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా నియోజకవర్గం లోని గోకవరం మండలం కు చెందిన సీనియర్ వైసిపి నాయకుడు ముత్యాల శ్రీనివాస్ పేరు కూడా వైసిపి టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్న వారిలో ఒకరిగా వినిపిస్తుంది.


# మణిపూర్ నిందితుల్ని శిక్షించాలని మహిళా సంఘాల ప్రదర్శన ...

గోకవరం జులై 25 ప్రజా పాలన ఈశాన్య రాష్ట్రాలైన మణుపూర్ లో మహిళలపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల



కేంద్రమైన గోకవరంలో మంగళవారం మహిళా సంఘాలు భారీ ప్రదర్శన నిర్వహించారు.

గోకవరం పంచాయతీ వద్ద నుండి మెయిన్ రోడ్డు మీదగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు జరిగిన ప్రదర్శనలో మహిళా సంఘాలు మణిపూర్ లో మహిళలపై అత్యాచారం చేయడం మహిళలను నగ్నంగా మెయిన్ రోడ్డు మీదగా ప్రదర్శన జరిపిన దుండగులను కఠినంగా ఉరితీయాలని మహిళలు సంఘాలు నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంగన్ వాడి సిబ్బంది డ్వాక్రా యానిమెట్లు ఆశా వర్కర్లు పలు మహిళా సంఘ ప్రతినిధులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 26, జులై 2023

## మణిపూర్ ఆక్రందనలు వినపడలేదా?

**'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతా'**

ఎక్కడ్కెతే స్త్రీలు పూజింపబడతారో, గౌరవించబడతారో ఆ ప్రాంతంలో దేవతలు నడయాడతారు. ఇది వేదవాక్కు. అలాగే ఏరోజ్కెతే అర్ధరాత్రి సమయంలో మహిళలు నిర్భీతితో సంచరించగలరో ఆరోజే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని మహాత్మాగాంధీ పలు పర్యాయాలు పేర్కొన్నారు. భారత సార్వభౌమాధినేతగా ఒక గిరిజన మహిళ ఉన్నారు. అయితే మణిపూర్ రాష్ట్రంలో మానవ రూపంలోనున్న కాలకేయులు ముగ్గురు మహిళలను వివస్త్రలను చేసి నడిరోడ్డులో ఊరేగించడం దిగ్భ్రాంతికరం. ఒక మహిళ భర్త, తనయుడుని హత్యచేసి, ఇరువురి మహిళలను సామూహికంగా మానభంగం చేసిన ఘటన స్వతంత్రభారతం రాక్షసులతో నిండివున్నదా అనే ప్రశ్నను సంధిస్తున్నది. మెజారిటీ వర్గీయుల ఓట్లు, సీట్లు కొరకు ఏ స్థాయికైన దిగజారేటువంటి ఏ నాయకుడ్కెనా, ఏ రాజకీయ పార్టీ అయినా గుండె లోతుల్లోనుంచి మానవదృక్కోణంలో స్పృశించవల్సిన అంశం ఇది. గుజరాత్‌లో బిల్కిస్ బానో కుటుంబసభ్యులు ఏడుగురిని హత్యచేసి పట్టపగలే ఆమెపై అత్యాచారం చేసి జైలుశిక్ష అనువిస్తున్న కాలకేయులను, నిబంధనలకు విరుద్ధంగా విడుదల చేసి రాచమర్యాదలతో బిజెపి నాయకులు స్వాగతం పలికిన సన్నివేశాన్ని మరువగలమా? మలయుద్ధంలో భారత కీర్తిపతాకను ప్రపంచంలో సమున్నతంగా ఎగురువేసిన మహిళా మల్లయోధులను పట్టపగలే వేధింపులకు గురిచేసిన బిజెపి ఎంపీ బ్రిజ్‌మోహన్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికే నెలలు గడిపిన బిజెపి పాలకుల పాలనలో దేవతలు తిరగాడగలుగుతారా? మెజారిటీ మతం పేరుతో సామాజిక ఉద్యమకారులు, అభ్యుదయవాదుల్కెన గోవింద్ పన్సారే, దబోల్కర్, కల్బుర్గి, గౌరి లంకేష్ వంటి వారిని ఒకే తరహాలో హత్యచేసిన వారిపైన చర్యలు ఉండవు! ఈ విధంగా దేశంలో ఏ రోజూ ఏ మూల చూసినా అత్యాచారాలు, హత్యలు చేస్తున్నవారు అధికారం అండవుంటే జబ్బ చరిచి, రొమ్ము విరిచి బజారులలో విజృంభిస్తూ తిరుగుతుంటే మణిపూర్ ఘటనలకు పాల్పడిన మానవమృగాలకు భయంమెందుకుంటుంది? నిండు సభలో ద్రౌపదిని వస్త్రాపహరణం చేసి అవమానపరుస్తుంటే కండ్లు లేని ధృతరాష్ట్రుడు అయినా మూగవేదనను వ్యక్తం చేశాడు కానీ, సాక్షాత్తు సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని 'మీకు చేతకాకపోతే మేమే చర్య తీసుకుంటాం' అనే హెచ్చరిక ఇచ్చేవరకు నోరువిప్పని, కండ్లున్నా మనస్సులేని పాలకుడుగా మన ప్రధానమంత్రి చరిత్రపుటల్లోకి ఎక్కాడు. మణిపూర్ రాష్ట్రంలోని మెజారిటీ వర్గమైన మైతీ జాతికి చెందిన బీరేన్ సింగ్, తమ తుచ్ఛ రాజకీయ ఓట్ల క్రీడ దుర్నీతిలో ప్రపంచం ముందు దోషిగా నిలబడి ధృతరాష్ట్రుడిని తలపింపచేశాడు. భారత్‌ను విశ్వగురువుగా ప్రచారం చేసే ప్రధాని మోదీ మౌనవ్రతం వల్ల మణిపూర్‌లో నెలకొన్న అశాంతి పరిష్కారంలో తాను మధ్యవర్తిత్వం వహిస్తానని ప్రతిపాదించేవరకు అమెరికా తెగపడటం దేశ ప్రతిష్ఠకే అవమానం. అలాగే యూరోపియన్ పార్లమెంటు సైతం మణిపూర్‌లో సాధారణ పరిస్థితులను తీసుకురావాలని కోరుతూ తీర్మానం చేయడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు. ఇది ముమ్మాటికీ భారతదేశ అంతర్గత సమస్య అయినప్పటికీ, విదేశాలు జోక్యం చేసుకుంటామని ప్రతిపాదించే దుస్సాహసం చేయడం, తీర్మానాలు చేస్తామనడం కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం. గత రెండున్నర మాసాలుగా మణిపూర్ రాష్ట్రంలో పెచ్చరిల్లుతున్న జాతుల సంఘర్షణను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి ఉపయోగించుకుంటున్నదనడం సత్యదూరం కాదు. ఆ ఈశాన్య రాష్ట్రంలో అనేక రకాల జాతులున్నాయి. వాటిలో మైతీ, కుకీ, నాగా తదితర ప్రధాన తెగలు. వీటిలో 40 శాతం జనాభాతో లోయప్రాంతాలలో నివసిస్తున్న మెజారిటీ మైతీలు హిందువులు కాగా, కొండ, పర్వత ప్రాంతాలలో నివసించే మైనారిటీలుగా ఉండే గిరిజన/ఆదివాసి కుకీ, నాగా తెగల వారు ఎస్‌టిలు, క్రైస్తవ మతస్థులు. ఇటీవల మైతీలను షెడ్యూల్డు కులాల(ఎస్‌టిల) జాబితాలో చేర్చాలనే హైకోర్టు తీర్పుతో అక్కడ జాతుల సంఘర్షణలు భగ్గుమన్నాయి. వాస్తవానికి అక్కడ ఘర్షణలకు భూమిక బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ఉన్నది. హైకోర్టు తీర్పు ఒక అవకాశంగా, సాకుగా మారింది. తమకు పట్టులేని ఈశాన్య రాష్ట్రాలలో ఎలాగైనా అధికారం సాధించాలనే లక్ష్యంతో బిజెపి అనేక కుట్రలకు పాల్పడింది. జాతులు, తెగల మధ్య నెలకొన్న విబేధాలను తనకు అనుకూలంగా వాడుకోవడం, వేర్పాటువాద శక్తులతో కూడా చేతులు కలిపేందుకు తెగబడింది. ఇందులో భాగంగా కుకీలు బలంగా ఉండే పది స్థానాలలో తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా బిజెపి నేతలు రాం మాధవ్, అస్సోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మలు తమతో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారని కుకీలకు చెందిన నిషిద్ధ సాయుధ దళ నేత ఒకరు ఇటీవల బహిర్గతం చేశారు. ఈ ఒప్పంద ఫలితంగానే కుకీలు అధికంగా ఉండే చోట బిజెపి ఎమ్మెల్యేలే ఎన్నికయ్యారు. అంతకుముందు కాంగ్రెస్‌కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, వారందరినీ అదిరించి బెదిరించి బిజెపి మణిపూర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కుకీలు నెమ్మదిగా తమకు ప్రత్యేక పరిపాలన మండలి కావాలనే నినాదాన్ని తెరపైకి తీసుకురాగా, సాక్షాత్తు బిజెపి ఎంపీనే ఈ డిమాండ్ చేశారు. ప్రజల్లో మణిపూర్ సమగ్రతపై పలు అనుమానాలకు ఆ డిమాండ్ తావిచ్చింది. మైతీలకు రిజర్వేషన్‌పై హైకోర్టు తీర్పుతో జాతుల మధ్య విభేదాలు ఒక్కసారిగా రాజుకున్నాయి. మణిపూర్ బిజెపి ముఖ్యమంత్రితో సహా మెజారిటీ ఎమ్మెల్యేలు మైతీలు కాగా, కుకీలు అధికంగా ఉండే పది స్థానాలలో కూడా బిజెపి పాగా వేసింది. దీంతో ఇరు జాతుల మధ్య ఘర్షణలు తీవ్రమైనప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహిస్తున్నాయి. రెండు చోట్లా అధికారంలో ఉన్న బిజెపి రాజకీయ చలిమంటలు కాచుకుంటున్నది. తన సహజమైన విభజన లక్షణాన్ని బయటపెట్టి, కుకీలు, నాగాలపై దాడులకు పురికొల్పడం వెనక ఉండి బిజెపి అగ్నికి ఆజ్యం పోసింది. ఇప్పటి వరకు సుమారు 150 మంది ఘర్షణల్లో మరణించగా, 30 వేల మంది నిరాశ్రయులయ్యారు. దీనికి పూర్తిగా డబుల్ ఇంజన్ సర్కార్‌లుగా ఉన్న బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణం. మణిపూర్ రాష్ట్రంతో సిపిఐ ప్రత్యేక అనుబంధం కలిగివున్నది. అక్కడి రైతాంగ ఉద్యమాలతో ప్రజల గుండెల్లో నిలిచింది. కల్లోల సమయంలో 2007, 2012లో సంకీర్ణ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తూ మంత్రివర్గంలో సిపిఐ భాగస్వామిగా కొనసాగింది. కల్లోల సమయంలో మణిపూర్‌లో శాంతి పరిరక్షణకు కృషిచేసింది. మణిపూర్‌లో నేడు తలెత్తిన సంక్షోభ సమయంలో ఆ రాష్ట్రంలో పర్యటించిన సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులపై కుట్రకేసులను కూడా మోపారు. ఈ నేపథ్యంలో దేశంలోని యావత్ ప్రజానీకం మణిపూర్ ప్రజలకు అండగా ఉండటమే కాకుండా బిజెపి ప్రభుత్వాల మతోన్మాద విశృంఖలత్వానికి వ్యతిరేకంగా నిలబడి పోరాటం కొనసాగించి దేశాన్ని కాపాడుకోవడంలో అన్నివర్గాల ప్రజలు ముందుండాలని సిపిఐ పిలుపు నిచ్చింది. దేశవ్యాప్తంగా జూల్కై 25న మణిపూర్ ప్రజలకు సంఘీభావంగా ప్రదర్శనల కొరకు భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి పిలుపునిస్తున్నది.

# ఉమ్మడి పౌర స్మృతి ఎలా సాధ్యం?




భారత రాజ్యాంగ రచనా కాలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పిన మాట, 21వ లా కమిషన్ (2018) చెప్పిన మాట ఒకటే. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) వాంఛనీయమే గానీ, దేశం మొత్తం దీన్ని ఆమోదించడానికి సిద్ధమయ్యేదాకా స్వచ్ఛందంగా అమలుకావాలని అంబేద్కర్ చెప్పారు. ఆర్టికల్ 44లో ఉన్న ఆదేశిక సూత్రాలకి, ఆర్టికల్స్ 25, 29లోని ప్రాథమిక హక్కులకు వైరుధ్యం ఉంది. హక్కులను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది, కాని ఆర్టికల్ 44 ఆదేశిక సూత్రమే కాని ఆదేశం కాదు. తమ మత వ్యవహారాలను నిర్వహించుకునే హక్కు మైనారిటీలకు ఉందని ఆర్టికల్ 25 ప్రకటించింది. భాషా సంస్కృతి పరమైన విభిన్న లక్షణాలను రక్షించుకునే హక్కు ఆర్టికల్ 29 కింద ఉంది. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చకుండా, ఈ హక్కులను దెబ్బతీయకుండా యూసీసీ సాధ్యమా? పాకిస్థాన్, బంగ్లాదేశ్, మలేషియా, టర్కీ, ఇండోనేషియా, సూడాన్, ఈజిప్ట్ వంటి అనేక దేశాలు యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేస్తున్నా, మనదేశంలో ఉండే వైవిధ్యానికి వాటితో పోలికలేదు. ఇస్లాం శాసనాలలో ఖురాన్ ఆధారిత మత సంప్రదాయాలే ఎక్కువగా ఉంటాయి. హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులకు తమ తమ మతాలకు అనుగుణంగా వర్తించే విభిన్న చట్టాలున్నాయి. ముస్లింలు, క్రైస్తవులకు విడివిడిగా స్వంత చట్టాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం కింద వాటిని అమలు చేసుకునే హక్కులున్నాయి. దేశంలో పెళ్లి, విడాకులు, వారసత్వ ఆస్తి, దత్తత వంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. గోవా ఉపయోగించే ఉమ్మడి పౌరస్మృతిని లా కమిషన్ గుర్తుచేస్తున్నది. కానీ, భర్త లేదా భార్య సజీవంగా ఉండగా హిందువులు రెండవ వివాహం చేసుకునేందుకు గోవా పౌరస్మృతి అనుమతిస్తుంది. ఇతర మతాల వారికి ఇటువంటి స్వేచ్ఛ లేదు. కనుక అటువంటి నియమాలను పాటించడం దేశమంతటా సాధ్యం కాదు. మరొక అంశం ఏమంటే, ఈశాన్య రాష్ట్రాలను, ఆదివాసీలు, గిరిజన తెగలను యూసీసీ నుంచి మినహాయించాలని 'పార్లమెంటరీ ప్యానెల్ ఆన్ లా' చైర్మన్ సుశీల్ మోదీ జూలై 3న సూచించారు. ఆరెస్సెస్ కూడా గిరిజనులను 'ఉమ్మడి పౌరస్మృతి' నుంచి మినహాయించాలని కోరింది. కనుక అనేక మినహాయింపులతో ఎన్నికల లక్ష్యంతో ప్రభుత్వం ఏదో యూసీసీని చేయవచ్చు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బల్బీర్ సింగ్ చౌహాన్ నాయకత్వంలోని 21వ లా కమిషన్ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై 2018 ఆగస్టు 31న ఒక విధానపత్రాన్ని విడుదల చేసింది. ముంబై హైకోర్టు న్యాయవాది దుష్యంత్ అరోరా సహ కొందరు ప్రముఖ పౌరులతో కూడిన ముసాయిదా తయారీ బృందం అక్టోబర్ 2017లో ప్రగతిశీలకమైన ముసాయిదా రూపొందించి బల్బీర్ సింగ్ చౌహాన్‌కు సమర్పించినప్పుడు 'హిందూ అవిభక్త కుటుంబం (హెచ్‌యూఎఫ్)ను రద్దును ప్రతిపాదిస్తున్న నిబంధనను చేర్చడం తప్పనిసరా? అలా చేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి' అని ఆయన వ్యాఖ్యానించారు. ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయడానికి వైవిధ్యపూరిత దేశంలో సమానత్వం, దాంతో మొత్తంమీద ఏకత్వాన్ని కూడా సాధించాల్సి ఉంది. ముంబైలోని 'ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్' అధ్యయనంలో బహుభార్యాత్వం అన్ని మతాలలోనూ ఉన్నదని, కాని ఆ ఆచారాన్ని పాటించేవారు అంతకంతకూ తగ్గిపోతున్నారని దుష్యంత్ అరోరా చెప్పారు. ఈ అధ్యయనం ప్రకారం సర్వేలో పాల్గొన్న ముస్లిం స్త్రీలలో 1.9 శాతం మంది, హిందూ మహిళల్లో 1.3 శాతం మంది తమ భర్తకు రెండో భార్య ఉందని అంగీకరించారు. తెలంగాణలో బహు భార్యాత్వాన్ని ఆచరిస్తున్న హిందువుల సంఖ్య ముస్లింల కంటే అధికం. అస్సాంలో ముస్లింలే ఈ విషయంలో అధిక్యతలో ఉన్నారు. బహు భార్యాత్వాన్ని నిషేధించి తీరాలనీ, ఎటువంటి మినహాయింపులూ లేకుండా అన్ని మతాలవారికీ వర్తింపచేయాలని అంటే వచ్చే ప్రమాదం అధికమని 21వ లా కమిషన్ వివరించింది. 'ప్రాథమిక హక్కులకు కుటుంబ చట్టాలకు మధ్య సంఘర్షణ తొలగించకుండా ఉమ్మడి పౌరస్మృతి చట్టం సాధించడం ఈ దశలో సాధ్యం కాదు, వాంఛనీయం కాదు' అని వివరించింది. అందుకు ఎన్నో చట్టాలలో పార్లమెంట్ ద్వారా సవరణలు చేయడం అవసరం. కుటుంబ శాసనాలలో మతాలకు సంబంధించిన నియమాలలో అయోమయాలు చాలా ఉంటాయి. వాటికి స్పష్టత సాధించడం ద్వారా చట్టాలను మార్చుకోవచ్చు. వివాహాన్ని నిర్బంధంగా రిజిస్టర్ చేయడం ఒక తగాదా. నిర్బంధ వివాహ రిజిస్ట్రేషన్ బిల్లు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉంది. వివాహానికి సమ్మతించే వయసు అందరికీ ఒకటే ఉండాలంటే ఏది? ఏ విధంగా నిర్ణయిస్తారు? 1875 నుంచి ఇండియన్ మెజార్టీ వయసు 18 సంవత్సరాలుగా అమలులో ఉంది. అయితే మహిళ పెళ్లి వయసు 21. అసలు తొలుత ఈ రెండింటి మధ్య వైరుధ్యాన్ని మార్చే శక్తి ఎవరికి ఉంది? మన సంప్రదాయాల ప్రకారం యువకుల వయసు ఎక్కువ ఉండాలని, అమ్మాయి వయసు తక్కువ ఉండాలని నిర్ణయించే పెద్దలను ఎవరు మార్చాలి? పెళ్లి సులభమే కాని, విడాకుల సమస్యను పోలీసు స్టేషన్లు, కోర్టులు తేల్చడం అంత సులువు కాదు. భార్యాభర్తలలో ఇద్దరూ సంపాదనపరులే అయితే వారి ఆస్తి తగాదా ఏ విధంగా పరిష్కరించాలి? వారి సంతానం విషయంలో పరిష్కారం మరింత సంక్లిష్టం. విడాకుల కారణాల్లో లెప్రసీ వంటి జబ్బులను తొలగించాలని ఒక సిఫార్సు ఇచ్చారు. అదేకాదు, చాలా జబ్బుల విషయంలో ఆలోచనలు చేయాలి. రోగాలు చికిత్సలు లేని వారికి విడాకులు అవసరమవుతాయి. హిందూ వివాహ చట్టంలో %=వర్‌ఔఖఅశీఅ శీట జశీఅ–యబస్త్రుశ్రీ =అస్త్రస్త్రం% అనే ఒక హక్కు ఉంది. కోర్టువారు, భార్యను లేదా భర్తను కాపురం చేయాల్సిందిగా డిక్రీ ఇవ్వవచ్చు. ఇరువురిలో ఎవరైనా వద్దనుకున్నప్పుడు విడాకులు ఇవ్వడం తప్ప ఇలా బలవంతంగా కాపురం చేయిస్తారా? ఇది సాధ్యమా? ఇటువంటి పనికిరాని చట్టాన్ని తీసిపారేయక దానికి యూసీసీ ఎందుకు? 'స్పెషల్ పెళ్లి చట్టం 1954' కింద వివాహ సంబంధాన్ని వ్యతిరేకించే వారు 30 రోజుల నోటీసు సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. వధూవరులను రక్షించడానికి చర్యలు చేపట్టే అవకాశం ఉండాలి. కులాంతర మతాంతర వధూవరులను రక్షించాలి. ఇవన్నీ చాలా ప్రధానమైన అంశాలు. హిందూ చట్టాల కింద కొపార్సనరీ చాలా సంక్లిష్టంగా తయారైంది. దాదాపు సమిష్టి కుటుంబాలు లేకుండా పోయినా వారికి %ఎఖభీ% సభ్యత్వం ఇస్తూ, పన్ను సంబంధిత ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కనుక వాటిని పూర్తిగా తొలగించాలని లా కమిషన్ సూచించింది. హిందూ అవిభాజ్య కుటుంబపు సంస్థల కింద పన్నులను రద్దు చేయాలని సిఫార్సు చేసారు. వీలునామా ద్వారా సంక్రమించే ఆస్తుల విషయంలో మగ, ఆడవారి మధ్య సమానత్వం ఉండాలని లా కమిషన్ సూచిస్తున్నది. హిందూ చట్టంలో వీలునామాకు సంబంధించి చాలా తేడాలు ఉన్నాయి. ఆడవారి మధ్య, అన్నదమ్ములకీ కొన్ని తేడాలున్నాయి. కీర్తిశేషులైన వారి సంపాదనలో వాటా ఇచ్చే విషయాల్లో ఆస్తి సంక్రమణల నియమాలు భిన్నంగా ఉన్నాయి. ఒక యూసీసీ చట్టం తేవడానికి ఇవన్నీ అడ్డంకులు. ఏ రకంగా వీటిని పరిష్కరిస్తారో వివరించడం లేదు. 1939 ముస్లిం వివాహ రద్దు చట్టంలో సవరణ ద్వారా కొత్తగా అక్రమ సంబంధాలు (అడల్టరీ) అనే నియమాలు చేర్చాలని కమిషన్ అన్నది. నిఖానామా అంటే వివాహ కాంట్రాక్టులో బహుభార్యత్వ నేరాన్ని పరిశీలించవలసిన అవసరం అవుతుంది. ఏ మతం వారికైనా విడాకుల కేసుల్లో కోర్టులు విపరీతమైన జాప్యం చేస్తున్నాయి. క్రైస్తవుల కేసుల్లో విధిగా రెండేళ్ల పాటు వేరుగా ఉండాలనడం దారుణం. ఆడవారు మతం మారితే పార్సీ మతంలో కమ్యూనిటీ నుంచి వెలివేస్తారు. ఆ తరువాత ఆస్తి సంక్రమణ నుంచి ఆస్తి జప్తు చేస్తారు. మతం మార్పిడి కారణం మీద ఇలా మహిళలను వెలి వేయడం, ఇంటిపేరును రద్దు చేయడం హక్కుల సమానత నియమాలకు, రాజ్యాంగ సమానతకు పూర్తి వ్యతిరేకం. మూడునాలుగు మత నియమాలు మార్చగలిగితే యూసీసీ దాదాపు 90 శాతాన్ని రూపొందించడం సాధ్యం. ఘర్షణలకు తావులేకుండా మరో 10 శాతం సంస్కరణలు చేయగలిగితే యూసీసీ సాధ్యమే. కుటుంబ శాసనాల లోని మత సంబంధిత నియమాలలో చాలా అయోమయాలు ఉన్నాయి. వాటికి స్పష్టత సాధించడం ద్వారా చట్టాలను మార్చుకోవచ్చు. దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు, కుటుంబ చట్టాలకు మధ్య సంఘర్షణ తొలగించినప్పుడే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడం సాధ్యమవుతుంది.

# నగ్నంగా నడిచింది మహిళ దేహం కాదు..... అది మన దేశ మానం... అభిమానం

జే ఎస్ ఆర్ కన్నీటి బహిరగ లేఖ
యుగాలు దాటొచ్చిన మనిషిని
మృగాలుగా మార్చింది ఎవ్వడు ?
పాలిచ్చిన అమ్మల రొమ్ములను
బరి తెగించి ఊరేగించిన ఉన్మాదానికి
ఊతమిచ్చింది ఎవ్వడు ?

వేట కుక్కల్ని ఉసి గొల్పింది ఎవ్వడు ?
విద్వేషాన్ని రక్తనాళాలలోకి
ఎక్కించింది ఎవ్వడు?
తల్లుల జననాంగాల మీద తాండవ
మాడిన
గాడిద కొడుకులను కని పెంచింది
ఎవ్వడు ?

నెత్తురుని మరిగించింది ఎవ్వడు ?
కత్తులను నూరించింది ఎవ్వడు ?
పరమత ఆలయాలను కూల్చింది
ఎవ్వడు?
ఉసురు తీసి ఉత్సవం చేసింది ఎవ్వడు ?
మంటలను రాజేసింది ఎవ్వడు ?
గిరిజన పంటలను కాల్చేసిందిఎవ్వడు ?
మదమెక్కి ఆడబిడ్డలపై మానభంగం చేసిన
మతోన్మాద మూకలకు నూకలు
ఇస్తున్నది ఎవ్వడు?
పాకలు వేసి "భక్షణ శిక్షణ"
అందిస్తున్నది ఎవ్వడు ?
ఎవ్వడురా విషాన్ని విరజిమ్ముతున్నది ?
ద్వేషాన్ని దేశంపై వెదజల్లుతున్నది ?
మతాన్ని మంటలకు ఇంధనం చేస్తున్నది
?
పచ్చని గసగసాల పైరు కొండల
మణిపూర్ కన్నుల కుండల నిండా
మరిగే వెచ్చని నీరును నింపుతున్నది ?
వాడు....! వాడెవడంటే....!!
ఛాందస పీఠంపై పీటలు వేసుకొని
మౌఢ్య సిరా చుక్కలను
మౌన కలంలోకి ఒంపుకొని
రణ మరణ శాసనాలు లిఖిస్తున్నాడు.
మన జీవన గమనాలను శాసిస్తున్నాడు.
అయితే..... !
ఇప్పుడు వాడు అనుకుంటున్నట్టు ...!!
మణిపూర్ నడి వీధుల్లో
నగ్నంగా నడిచింది దేహం కాదు
......... "అది దేశం".
పాశవిక అత్యాచారం జరిగింది
మానం మీద కాదు
....... "వాడి మౌనం మీద"

'ఇంత జరుగుతుంటే వ్యవస్థలు ఏం చేస్తున్నాయ్?' అని సిపిఐ ఎంఎల్ సెక్రటరీ కామ్రేడ్ జై బొరన్నా గా పిలవబడే JSR Netaji Subhas Chandra Bose ప్రధానమంత్రికి రాసిన బహిరంగ లేఖలో ప్రశ్నించారు. మణిపుర్లో మహిళలను నగ్నంగా ఊరేగించడంపై జై బోరన్న గారి సుభాష్ చంద్రబోస్ రాజా జె ఎస్ ఆర్ విచారం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రపతి ముర్ము, బీజేపీ ప్రభుత్వం, ఎస్టీ కమిషన్, మానవ హక్కుల సంఘం, మీడియా ఎక్కడికి వెళ్లాయని పోరాకుల ప్రజాతంత్ర ఉద్యమకారుడు జెఎస్‌ఆర్ ప్రశ్నిస్తున్నారు. తాలిబన్లు మహిళలను టార్చర్ చేస్తే రోజు మొత్తం వార్తలు ఇచ్చే మీడియా.. సొంత దేశంలో ఘటనలు కనిపించట్లేదా అని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు విప్లవకారుడు కామ్రేడ్ జైపూర్ అన్నగారి సుభాష్ చంద్రబోస్ కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు
కేంద్ర రాష్ట్ర పాలకుల. ప్రభుత్వాల మౌనం ఎంత ప్రమాదమో.....మన ప్రజల మౌనం అంతకంటే ప్రమాదం ... నేరం చేసిన వాడు మాత్రమే నేరస్తుడు కాదు.... నేరాన్ని చూసస్తూ సహించిన ప్రతి ఒక్కరు నేరస్తులేనని... బాధితుల బంధువు...భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ సెక్రటరీ
జేఎస్ఆర్ సార్ ఆరోపించారు.

...... బహుజన సామాజిక ఉద్యమకారుడు , ప్రజా నేస్తం కామ్రేడ్ జే ఎస్ ఆర్ కన్నీటి ఆవేదనను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని... భారతీయ జనతా రాజ్యం బిజేఆర్...
ప్రెసిడెంట్ బి .జె .ఆర్ .సర్దార్ పటేల్ పేర్కొన్నారు.

.....మణిపూర్ మారణకాండను , భరతమాతలపై జరిగిన పైశాచిక అత్యాచార దాడులను తీవ్రంగా ఖండించాలని ప్రజాతంత్ర ఉద్యమకారుడు సామాజిక ప్రజాపరివర్తకుడు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ సెక్రటరీ కామ్రేడ్
జే ఎస్ ఆర్ నేతాజీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు... ఉన్మాద రాజకీయాలను , వాటి సైద్ధాంతిక భావజాలాన్ని తిప్పి కొట్టాలని సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ జెఎస్ఆర్ నేతాజీ ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రజాసంఘాల నేతలకు అనుక్షణం అణగారిన వర్గాల సంక్షేమం కోరుకునే శాంతికాముకుడు... ప్రతి దినం జనహితమే అభిమతమైన శ్రామిక వర్గ రాజ్యాధికార పోరాట యోధుడు,, రైతు కూలీ బిడ్డ, ప్రజా ఉద్యమాల పెద్దన్న.



**బో... రా... పుత్రుడు... సిపిఎంఎల్ సెక్రటరీ కామ్రేడ్ జే ఎస్ ఆర్ విజ్ఞప్తి చేశారు**

# రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: అజిత్ సింగ్ నగర్లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఆగష్టు 1 నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. ఈ మేరకు ఆయన కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఈ తరగతులు నిర్వహించనున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. ఇందుకోసం కేంద్ర ఆయుష్ విభాగం ఒక యోగా ట్రైనర్ ని కూడా ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు. యోగాసనాలతో పాటు ఆరోగ్య సూత్రాలను కూడా వివరించడం జరుగుతుందన్నారు. కనుక ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. సమాచారం కోసం 7627848484 నెంబర్ ని సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# అధిక ధరలకు అమ్మితే చట్టప్రకారం చర్యలు-మంత్రి కారుమూరి



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలోని రేషన్ డీలర్ల డిమాండ్లను 90 శాతం నెరవేర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని రాష్ట్ర పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 29,795 మంది రేషన్ డీలర్లు తమ కమీషన్ పెంచాలని, పెండింగ్ బిల్లులు, ఇన్స్ రెన్స్, ఆరోగ్య భద్రత తదితర అంశాలపై తమ డిమాండ్లు నెరవేర్చాలని తమ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. కమీషన్ పెంపు విషయం గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారు కోరినట్లుగా కమీషన్ పెంపుకు కృషి చేస్తామన్నారు. డీలర్లు ప్రతిపాదించిన డిమాండ్లలో 90 శాతంకు పైగా అంగీకారం తెల్పినట్లు చెప్పారు. అలాగే రేషన్ డీలర్లు స్టాక్ తీసుకునే సమయంలో ఖచ్చితంగా తూకం వేసి అందిస్తామని, 2012 నుంచి అంటే గత ప్రభుత్వం నుంచి పేరుకుపోయిన అంగన్ వాడీ, మధ్యాహ్న భోజనం కమీషన్ బకాయిలను సాధ్యమైనంత త్వరలో విడుదల చేయనున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ రేషన్ షాపు, గోడౌన్ ఒకచోటే ఉండేటట్లు సొంత భవనాలు నిర్మించనున్నామన్నారు. ఆర్ బీ కే తరహాలో ప్రభుత్వమే ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో ఈ నిర్మాణాలను చేపట్టనుందని చెప్పారు. ఇక అర్హులైన డీలర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించటంతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యంఅందుబాటులోకి తీసుకురావటనికి కృషి చేస్తామన్నారు. గన్నీ బ్యాగ్ లు డీలర్లు ఉంచుకునే విషయం సీఎం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తానని చెప్పారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి రెన్యూవల్ చేయటంలో ఇబ్బందులు పడుతున్నామని డీలర్లు తన దృష్టికి తీసుకువచ్చారని, వారి సౌలభ్యం కోసం ఆన్ లైన్ లో రెన్యూవల్ చేసుకునే విషయం పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కరోనా విపత్తులో ప్రాణాలు కొల్పోయిన డీలర్ల కుటుంబాలకు రూ. లక్ష ఆర్థిక సాయం అందేవిధంగా సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఆయా కుటుంబాలకు న్యాయం చేస్తామని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. రాష్ట్రంలో ధరలు అదుపులో ఉండటానికి షాపుల ముందు బ్యానర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. ఎవ్వరైనా అధిక ధరలకు అమ్మితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 322 బియ్యం, 246 కందిపప్పు కేంద్రాలు ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతున్నామని చెప్పారు. ఎండీయు వాహనాలు నిరంతర పంపిణీకి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేస్తున్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్వహణా విధానం కేంద్రమంత్రి పీయుష్ గోయల్ కూడా ప్రశంసించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎండీ జి. అరుణ్ పాండ్యన్ తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకి పడిపోతున్న జనసేన గ్రాఫ్.. అందుకే పవన్ ఇలా..

అమరావతి: చంద్రబాబుతో పొత్తు పెట్టుకోవడం అంటే కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ పట్టుకున్నట్లే.. మూడు పార్టీలు కలిస్తే ఏదో అవుతుందని అని ప్రచారం చేస్తున్నారంటూ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎద్దేవా చేశారు.

మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వాళ్లు గతంలోనూ పొత్తు పెట్టుకున్నారు.. ఇందులో కొత్తేమీలేదు. రోజురోజుకు జనసేన గ్రాఫ్ పడిపోతుంది. అందుకే పవన్ కల్యాణ్.. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి అన్నారు.

# సీఎం సమక్షంలో ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ప్రతిపక్షాల మాట్లాడే విధానం సరైనది కాదు.

## నల్లపాటి రామచంద్ర ప్రసాద్( రాము ) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



పల్నాడు జిల్లా నరసరావుపేట జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి.సీఎం జగన్ సమక్షంలో ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ప్రతిపక్షాల గురించి మాట్లాడే విధానం సరైంది కాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ రాము గాటుగా విమర్శించారు మంగళవారం సాయంత్రం తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏమి చేసిందో చూపాలని అన్నారు నాయకులు దగ్గర నుండి కార్యకర్తల వారికి గంజాయి బ్యాచ్ ని తయారుచేసి ప్రతిపక్ష టీడీపీ నాయకులు పై విమర్శలు చేయుటవే పనిగా పెట్టుకున్నారని అన్నారు ఇటీవల జరిగిన సర్వేలో అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి అత్యధికంగా మెజార్టీ వస్తుందని రిపోర్టు వచ్చిందని అప్పుడు నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు పై కార్యకర్తలపై విమర్శలు చేయటం దాడులు చేయటం ఎక్కువైపోయాయని అన్నారు అమరావతి రాజధాని చుట్టూ 50 వేల మందికి నివాస గృహాలు మంజూరు చేసి ఇల్లు కట్టిస్తున్నారని అది కోర్టులో ఉన్నదని అన్నారు కళ్ళు తాగిన కోతిలా జోగి రమేష్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు 2019లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టించిన చిట్కో గృహాలకు చిన్నచిన్న మరమ్మత్తులు చేయలేక నాలుగు సంవత్సరాలు ప్రజలకు ఇవ్వకుండా పూర్తిచేసిన ఇళ్లను ఇవ్వలేని పరిస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని అన్నారు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించారని అన్నారు రాయలసీమలో జాతీయ నాయకులు నారా లోకేష్ యువకులం పాదయాత్ర ంా య ల సీ వ ల ో అడుగుపెట్టనీయమని ప్రగరబ్బాలు పలికారని రాయలసీమలో అడుగుపెట్టి తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురు వేసిందని అన్నారు నెల్లూరులో కూడా జన ప్రభంజనం జరుగుతుందని అన్నారు నవరత్నాలు పేరుతో లక్షల కోట్ల రూపాయలు జగన్ ప్రభుత్వం అప్పులు చేసిందని అన్నారు. లక్షల కోట్లు అప్పు చేసి రైతుల పొట్టలు కొట్టిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని అన్నారు. 16 లక్షల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం విడిపోయినప్పుడు ఉన్న బడ్జెట్ అని అయినా రాజధాని నిర్మాణంలో చంద్రబాబు ఎప్పుడు రాజీ పడలేదని అన్నారు 200 రూపాయలు ఇచ్చే పెన్షన్ ను 2000 రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. విదేశీ విద్య వంటి పథకాలను ఎంతో మది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకున్నారని అన్నారు సొంత బాబాయిని హత్య చేసిన జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడిపోతారని అన్నారు .ఇటీవల నరసరావుపేటలో జరిగిన సంఘటన బాధాకరమని మా నరసరావుపేట ఇంచార్జ్ అరవింద్ బాబు పై దాడి చేసి కారును కారు అద్దాలను పగలగొట్టడం దుర్మార్గమని అన్నారు. రానున్న 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి 160 సీట్లు వస్తాయని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తారని రాము అన్నారు.

# ఆక్యుపంక్చర్ వైద్యంతో రోగాలు నయం.




నరసాపురం, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రాచీన ఆక్యుపంక్చర్ వైద్యంతో సమస్త రోగాలు నయమవుతాయని ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి కొండా శ్రీధర్ అన్నారు. మంగళవారం స్థానిక 7వ వార్డులో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన 9 వ విడత ఉచిత ఆక్యుపంక్చర్ శిబిరంలో రోగులకు కొండా శ్రీధర్ వైద్య సేవలు అందించి మాట్లాడారు. ఏవిధమైన మందులు, ఇంజెక్షన్లు, ఆపరేషన్లు లేకుండా ఆక్యుపంక్చర్ వైద్య విధానంతో అన్ని రోగాలు నయం చేయవచ్చునని అన్నారు. ప్రాచీన వైద్యం ఆక్యుపంక్చరుకు చైనా, శ్రీలంక, బర్మా, అమెరికా తదితర దేశాల్లో మంచి ఆదరణ ఉందని మన దేశంలో కూడా ఈ వైద్యానికి ఆదరణ లభిస్తుందని అన్నారు. ప్రతీ నెల కొవ్వలి ఫౌండేషన్ ఆర్థికసాయంతో ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంకు భాస్కరనాయుడు, భోగిరెడ్డి ముత్యం, రేవు పద్మారావు, ఎన్. రామకృష్ణ, ముస్కుడి రవి, చెల్లుబోయిన వాసు తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బోల్లు సాయిరాం పై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలి.

## డాక్టర్ బోల్లు సాయిరాం హాస్పిటల్ ని సీజ్ చేసి డాక్టర్ సర్టిఫికెట్ రద్దు పరచాలి.

బాధిత మహిళ షమీమ్ పర్వీన్ పలనాడు జిల్లా డి ఎం హెచ్ ఓ ఆఫీస్ వద్ద ఆందోళన .

న్యాయం చేయాలని డిమాండ్. తన కుమారుడు సుభాని మరణాని కి కారణమైన డాక్టర్ బొల్లు సాయిరాం పై చర్యలు తీసుకోవాలి.

ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలు అందించిన డి ఎం హెచ్ ఓ రిపోర్టు ఇవ్వకుండా అలసత్వం వహిస్తున్నారు.



పల్నాడు జిల్లా నరసరావుపేట జూలై 25.( ప్రజా పాలన ప్రతినిధి)

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలు అందించిన పల్నాడు జిల్లా డీఎంహెచ్వో రిపోర్టు ఇవ్వకుండా నెలల తరబడి తిప్పిస్తూ ఇబ్బందులకు గురి చేసిందంటూ కలెక్టర్ ఆదేశాలను జారీ చేసనా ఆదేశాలను తుంగలో తొక్కేసిందని బాధితురాలు సమిమ్ పర్వీన్ ఆరోపించింది. మంగళవారం ప్రభుత్వ హాస్పటల్లో డిఎం అండ్ హెచ్ వో ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టింది. సమీం పర్వీన్ ఆమె భర్త బంధువులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పర్వీన్ మాట్లాడుతూ తన కుమారుడిని రాంగ్ ట్రీట్మెంట్ ఇచ్చి డాక్టర్ బోల్లు సాయిరాం మరణానికి కారణమయ్యాడని ఆరోపించారు తన కుమారుడు చనిపోయాడని ఆ విషయమై జిల్లా కలెక్టర్ కి పలుమార్లు ఫిర్యాదు చేశానని, పల్నాడు జిల్లా కలెక్టర్ కమిటీ వేశారని, ఇంతవరకు డాక్టర్ బో ల్లు సాయిరాం పై చట్టపరమైన చర్యలు తీసుకోలేదని అన్నారు పలనాడు జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ బొల్లు సాయిరాం పై రిపోర్టు ఇవ్వటంలో వెనుకడుగు వేస్తుందని గత ఐదారు నెలలుగా డిఎంహెచ్వో చుట్టు తిరుగుతున్నామని ఆమె అన్నారు .ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ రెండు రోజుల్లో రిపోర్టు కలెక్టర్ కి పంపిస్తానని తెలిపారు. బాధితురాలు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



# రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన ఆర్డిఓ రవీంద్రావు

నందిగామ జులై 25 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డిఓ రవీందరావు ఒక స మీక్ష సమావేశాన్ని నిర్వహించారుఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాములపై బూత్ లెవెల్ ఆఫీసర్స్ తో హౌస్ టూ హౌస్ సర్వే నిర్వ హిం చి ఓటర్ల జాబితాను పరశీలించి సవరణలు చేయుడంజరుగుతుందని ఈ సర్వేకు నియెాజకవర్గంలోని అన్ని పొలిటికల్ పార్టీలు వారు నాణ్యతమైన ఓటర్ల జాబితాను ౦ా ఫా ం ది చఁ ట కఁ ౦ సహకరించగలరని తెలియుజేయుండమైనది . ఈ సమావేశంనకు నందిగామ ఏఈఆర్, ఓనియోజకవర్గం లోని పొలిటికల్ పార్టీవా రు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ హాజరైనారు



# కొవ్వూరులో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన హోంమంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్.

ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు,యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు వీలుగా మెగా జాబ్ మేళాను కొవ్వూరులో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని.. ఈ మెగా జాబ్ మేళా ద్వారా 2102 మంది యువతకు35 కంపెనీల, సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. మంగళవారం కొవ్వూరు నియెాజకవర్గం కొవ్వూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు హోంమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో స్కిల్ డెవలప్ మెంట్ సంస్థను యువత జీవితాలను మార్చే ఓ ఆయుధంగా మారిందని ఆమె తెలిపారు.





ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓ వైపు ప్రభుత్వ రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలను భర్తీ చేస్తూ మరో వైపు పోటీ ప్రపంచంలో మన యువత నిలదొక్కుకుని ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగాలు పొందేందుకు అనేక రకాల చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగంలో సుమారు ఆరు లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత జగనన్న కే దక్కుతుందన్నారు. ఒకే నోటిఫికేషన్ లో లక్షా 30 వేల శాశ్వత ఉద్యోగాలు, గ్రామ, వార్డు స చి వా ల య ా ల ్లో కల్పించారని%ా%ఇది ఈ దేశంలోనే ఓ రికార్డ్ అని అన్నారు. అలానే వైద్య ఆరోగ్య శాఖలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశారని, ఆర్టీసీలోని 50 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశారని తెలిపారు. పోలీస్ శాఖలో ఎస్ ఐ, కానిస్టేబుళ్ల పోస్టలను భర్తీ చేసేందక ఇప్పటికే పరీక్షలు కూడా పూర్తి చేశామన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట విధానంలో లక్ష మందికి పైగా నియామకాలు జరిగాయన్నారు. ఇవి కాకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా 2 లక్షల 60 వేల మందికి సొంత గ్రామాల్లోనే ఉపాధి కల్పించారని తెలిపారు. వీటన్నింటితో పాటు ప్రైవేటు రంగంలో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉంటాయి కాబట్టి, ఆ ఉద్యోగాలు మన రాష్ట్రంలోని ఉన్న యువతకు దక్కేలా చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని.. అందుకే ఈ రాష్ట్రంలోని పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకే ఇవ్వాలని ప్రత్యేకమైన చట్టాన్ని కూడా తీసుకొచ్చారుని తెలిపారు. చట్టం తెచ్చినంత మాత్రాన సరిపోతుందని చేతులు దులుపుకోలేదని.. యువతకు పరిశ్రమల్లో ఉద్యోగాలు రావాలంటే%ా%ఆ పరిశ్రమలకు అవసరమైన స్కిల్ ఉన్న యువతను తయారు చేయాలని ఆలోచనలతో ఈ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మన రాష్ట్రంలోని ప్రతీ పార్లమెంట్ పరిధిలో ఓ స్కిల్ డెవలప్ మెంట్ కాలేజీని ఏర్పాటు చే శా ర ు %ా % . ప్ర తీ నియోజకవర్గంలోని ఓ స్కిల్ హబ్ ని ఏర్పాటు చేశారు. గతంలో ఇదే స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా చంద్రబాబు ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారన్నారు. ఈ రోజు ఇక్కడ ఉద్యోగాలు వచ్చిన యువత చక్కగా మీ జీవితాన్ని మల్చుకునేందుకు ఈ అ వ క ా శ ా ల న ు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఇంకా కొవ్వూరు ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువత వారికి నచ్చిన రంగంలో స్కిల్ ని ఈ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల ద్వారా పెంచుకుని, వాళ్లు కూడా మంచి ఉద్యోగాలు పొందేందుకు కృషి చేయాలని హోంమంత్రి తానేటి వనిత తెలిపారు. ఈ జాబ్ మేళా నిర్వహణకు పూర్తి సహకారం అందించిన స్కిల్ డెవలప్ మెంట్ అధికారులు, జిల్లా యంత్రాంగానికి, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన పరిశ్రమలు, కంపెనీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ఒక ఎత్తైతే..ఆ ఉద్యోగంలో చేరిన యువత ఆయా పోస్టులలో నిలకడగా ఉన్నారా, వారి ఇబ్బందులు కొద్ది నెలల పాటు పరిశీలించాల్సిన అవసరం కూడా అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి మెగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. అయితే జాబ్ మేళాలో ఎంపికైన యువత ఆయా కంపెనీలలో ఎలా విధులు నిర్వహిస్తున్నారు, ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా, ఆ కొలువుల్లో నిలకడగా ఉండగలుగుతున్నారా..అనే విషయాలపై స్కిల్ డెవలప్మెంట్ అధికారులు అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎంపికైన యువతను ఒప్పందం ప్రకారం నిర్ణీత కాలం వరకూ ఉద్యోగం చేయించకుండా ఏ కారణం చేతనైనా తొలగిస్తే..కాంట్రాక్టు పిరియడ్ వరకూ వేతనం ఇప్పించేలా అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. జాబ్ మేళాలో ఎంపిక కాని అభ్యర్థులు నిరుత్సాహ పడాల్సిన పనిలేదని, మరోసారి నిర్వహించే జాబ్ మేళాలో తప్పక హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తప్పక భరోసా, అండగా ఉంటుందని ఎంపీ భరత్ తెలిపారు. నిరుద్యోగ యువతకు అన్ని విధాలా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని ఎంపీ భరత్ తెలిపారు. అనంతరం కొవ్వూరులో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఎంపీ భరత్, మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు త్వరితగతిన అందించేందుకు వార్డు వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని ఎంపీ తెలిపారు. గతంలో టీడీపీ జన్మభూమి కమిటీలు ప్రజలను జలగల్లా పీడించే వారని, ప్రస్తుతం అటువంటి పరిస్థితి సీఎం జగనన్న పాలనలో ఎక్కడా లేదన్నారు. అవినీతి రహిత పాలన, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత కనిపిస్తుందని ఎంపీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివ రామకృష్ణ, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, జె.సి. తేజ్ భరత్, తూర్పు గోదావరి జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ అధికారి ఎం. కొండలరావు, కొవ్వూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జె. సునీత, నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటిని తగలబెట్టిన వ్యక్తి కు సం : రం జైలు శిక్ష .500 రూ.లు జరిమానా...

గోకవరం జూలై 25 ప్రజా పాలన ఇంటిని తగలబెట్టిన వ్యక్తికి సంవత్సరం జైలు శిక్ష 500 రూపాయలు జరిమానా కోర్టు విధించినట్లు గోకవరం ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

వివరాలు ఎలా ఉన్నాయి 2022 సంవత్సరంలో సెప్టెంబర్ 5వ తేదీన కొత్తపల్లి గ్రామానికి చెందిన పోతుల కృష్ణారావు అనే వ్యక్తి మల్లవరం గ్రామానికి చెందిన మిద్దే సత్యవతి అనే ఆమె ఇంటిని తగలబెట్టి ఆమె పక్క ఇంటి ఆ సామి అయినా ఇంజరపు జగదీష్ బండిని కర్రతో కొట్టి పాడుచేసినట్టు ఫిర్యాదు చేయగా గోకవరం ఏఎస్ఐ రాంబాబు నాయక్ కేసు నమోదు చేశారు ఈ కేసులో ఎస్సై శివ నాగబాబు చార్జ్ షీట్ దాఖలు చేశారు సంబంధిత కేసు కోర్టు నుండి వాయిదాలు జరపగా కోర్టు వారు కృష్ణారావుకు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 500 రూపాయలు జరిమానా విధించారు ఈ కేసును ఏసీపి వాదించారు

## ఆగస్టు 3న ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం.

నరసాపురం, జూలై 25 (ప్రజాపాలన ప్రతినిధి) :

వచ్చేనెల ఆగస్టు 3వ తేదీన భీమవరం పట్టణంలో నిర్వహించనున్న పార్లమెంటు ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశానికి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెదేపా మైనార్టీ పార్లమెంటు అధ్యక్షుడు ఎండి మహబూబ్ అలిఖాన్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమావేశంలో పాల్గొనేందుకు నియోజకవర్గ ముస్లిం, మైనార్టీల సోదరులకు ఆహ్వానించేందుకు ఎండి మహబూబ్ అలీఖాన్



మంగళవారం నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజును కలిశారు. ఆగస్టు 3వ తదీ గురువారం భీమవరం పట్టణంలోని సాల్వాస్ ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసామని ఈ సమావేశానికి తెదేపా మైనార్టీ సోదరులు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి నౌషాన్, టిడిపి జిల్లా నాయకులు జాకీర్, ఎస్.కే హుస్సేన్, ఎండి మౌలాలి ఖాన్, బడేవలి, సంకు భాస్కర నాయుడు, భోగిరెడ్డి ముత్యం, ఎస్.కే ఖాజా ఖాన్, కమురుద్దీన్, బాజీ షరీఫ్, సిలార్ సాహెబ్, ఎస్.కే షరీఫ్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు

## "సాహిత్య విద్యారత్న"అవార్డ్ అందుకున్న "పల్నాడు కవి " గుండాల రాకేష్.

పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 25 (ప్రజా పాలన ప్రతినిధి.)

ఐ ఎస్ ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాంస్కృతిక సేవా సంస్థ "పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్" ఆధ్వర్యంలో తెనాలి లో నిర్వహించిన గుర్రం జాషువా వర్ధంతి సభలో నరసరావుపేటకు చెందిన గుండాల రాకేష్ కు గుర్రం జాషువా సాహిత్య పురస్కారం తో పాటు" సాహిత్య విద్యారత్న" బిరుదును ప్రదానం చేయడం జరిగింది. విద్యావేత్తగా విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించుటయే గాక, ప్రముఖ కవిగా అనేక కవితలు, వ్యాసములు, కథలు వ్రాసి సాహిత్య ,విద్యాభివృద్ధికి రాకేష్ చేస్తున్న కృషిని అభినందిస్తూ కళాపరిషత్ రాకేష్ ను ఘనంగా సన్మానించడం జరిగింది .ఈసందర్భంగా రాకేష్ ను పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు, పట్టణస్తులు పలువురు అభినందనలు తెలిపారు.

## మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు

మైలవరం, ప్రజాపాలన ప్రతినిధి జూలై 25:భారీ వర్షాల నేపథ్యంలో ఎడతెరిపిలేని వానలు పడుతున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించి, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇండ్ల నుండి బయటకు రావొద్దన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందని దాటే ప్రయత్నం చేయొద్దని ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్, ఆరోగ్యశాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెగిపోయిన విద్యుత్ వైర్లు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు.వైరల్ ఫీవర్ ల బారిన పడకుండా ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలన్నారు. చల్లదనం బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వానలో వెళ్తే గొడుగు, రెయిన్ కోట్స్ తప్పనిసరిగా వాడాలి. ఎక్కువగా కాచి, చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పిల్లలకు పండ్లు ఎక్కువగా తినిపించాలి. వానలో తడిసి జలుబు, గొంతునొప్పి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.విద్యుత్ వాడకం విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. తడిసిన స్థంభాలను పట్టుకోవద్దన్నారు. తడిసిన విద్యుత్ మీటర్లను ముట్టరాదు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో అంటుకోవద్దు. పొడిగా ఉన్న చిన్న కర్ర లేదా ప్లాస్టిక్ వస్తువులతో స్విచ్ వేసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన ఏ వస్తువులను తడి చేతులతో అంటుకోవద్దు. చిన్నపిల్లలను కరెంట్ వస్తువుల వద్దకు రానివ్వద్దు. ముందు జాగ్రత్తగా ఈ విషయాలను ఇంట్లో అందరికి తెలియజేయాలన్నారు.

వర్షాకాలంలో పొలాల్లో పాములు, తేళ్లు, విషపు కీటకాలు ఎక్కువగా సంచరిస్తుంటాయని వాటితో జాగ్రత్తగా ఉండాలని రైతు సోదరులకు సూచించారు. అలాగే తెగిపడిపోయిన కరెంట్ వైర్లు ఉండే అవకాశం ఉంది. కాబట్టి చెప్పులు ధరించి, చేతిలో టార్చ్ తీసుకెళ్లాలన్నారు. పురుగుల మందులు గాలికి వ్యాపిస్తాయి, కాబట్టి ముక్కు, నోటికి వస్త్రం కట్టుకుని రసాయనాలు పిచికారీ చేయాలన్నారు. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద ఉండొద్దని, సెల్ ఫోన్ వాడొద్దన్నారు.

## భవిత క్రేంద్రం వద్ద రొడ్డుకు గుట్టలుతో, నీరుతో రహదారి దృశాలు
## దివ్యాంగుల పాఠశాలకు వెళ్ళాంటే నరకమే - స్పందించి రొడ్డును వేయండి మహాప్రభో

గుడివాడ : దివాంగుల రోజు వెళ్ళే పాఠశాలకు రొడ్డు గొతులు పడి, వర్షపునీరుతో నిండిపోవడంతో దివాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం స్థానిక భాస్కర్ దియోటర్ ఎదురుగల, అరవపేటకు వెళ్ళే రాహదారి పుర్తిగా ద్వంశం అయి సమగ్ర శిక్షా ప్రతేక అవరాలు గల పిల్లల విద్యావసరుల కేంద్రం భవిత పాఠశాలకు దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు దివ్యాంగుల తల్లిదండ్రులు వాపోయారు. గతంలో వార్డుకు సంబంధించి ప్రజా ప్రతనిధులు ఉండేవారని, నేడు ఈ రొడ్డు విషయంతో అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళిన ప్రయోజనం లేదని వాపోయారు.

## లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణి చేస్తున్న దృశ్యం
## జగనన్న సురక్షతో ప్రజల వద్దకే పాలన - మున్సిపల్ కమిషనర్

గుడివాడ : జగనన్న సురక్షతో ప్రజల వద్దకే పాలన రావడం వల్ల, ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడే 16 రకారల ప్రభుత్వం సర్టిఫికెట్లు సత్వరమే అందడం ప్రభుత్వం గొప్పతానికి నిదర్శనగా నిలుసుందని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంలో 33, 34 వార్డులు లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ సర్టిఫికెట్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, వైకాపా నాయకలు సింగిరెడ్డి గగరిన్, లోయ రాజేష్, నైనవరపు శేషుబాబు, వెంపల అప్పారావు, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

## సీనీ నటుడు కైకాలకు నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం
## ఘనంగా కైకాల సత్యనారాయణ జయంతి

గుడివాడ : మాజీ పార్లమెంట్ సభ్యుడు, సీనినటుడు కైకాల సత్యనారాయణ పలు సంఘల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళా మందిరంలో ప్రభాకర నాట్యమండలి,కాపుసేవా సమితి,స్పందన,కృష్ణా ఆర్ట్స్,చార్లీచాప్లిన్ కామెడీ క్లబ్‌ల ఆధ్వర్యంలో కైకాల జయంతి వేడుకలు సందర్బంగా కైకాల చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ కైకాల కాంస్య విగ్రహం ఏర్పాటు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకలు పాల్గొన్నారు.

## జగన్ చిత్రపటానికి దండం పెడుతున్న జనసేన నాయకలు

గుడివాడ : జనసేన నాయకులు వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక బసుసాండ్ పూర్తిగా మునిగిపోవడంతో జనసేన నాయకుల పాలంకి సారథి అధ్వర్యంలో వినుతంగా గోడపై ఉన్న జగన్ చిత్రపటాం వద్ద దండపెట్టి మా బసుసాండ్‌కు మోక్షం కల్పించాలని కోరారు. ఈ సందర్బంగా సారథి మాట్లాడుతూ మా నమ్మకం మీరే అన్నందుకు గత నాలుగేళ్లుగా జగన్, కొడాలి నాని గుడివాడ ప్రజలను హీనస్థితికి చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా మహిళా పోలీసులను సన్మానించిన ఎస్ఐ చంటిబాబు



ఆగిరిపల్లి, జూలై 25 ,ప్రజా పాలన (ప్రతినిధి) : మండల పరిధి చొప్పరమెట్ల మరియు నెక్కలం గొల్లగూడెం గ్రామ సచివాలయ మహిళా పోలీస్ లు ఇరువురు ఇటీవల, బదిలీపై వేరొక గ్రామ సచివాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై నంబూరు చంటిబాబు మంగళవారం బదిలీ అయిన మహిళా పోలీస్లు పెన్నా చైతన్య,బోగిరి మృణాళినిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళా పోలీసులు ఇరువురు విధులలో చూపించిన పోలీస్ సేవలను కొనియాడుతూ,వారి విధుల్లో చూపించిన చొరవ, ధైర్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ తివిర్యా నాయక్, పోలీస్ సిబ్బంది మరియు ఆగిరిపల్లి మండల మహిళా పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం పట్టించుకోని సం బంధిత అధికారులు



కంచికచర్ల జూలై 25 ప్రజాపాలన ప్రతినిధి. గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం రోగాలకు గురికావాల్సి వస్తుం దని ఆందోళనలో గ్రామ ప్రజలు వివరాల్లోకి వెళితే కంచికచర్ల మండల పరిధిలోని పలు గ్రామాలు నందు చెత్తా మరియు డ్రైనేజ్ నీళ్లు నిలువ ఉండడంతో ప్రజ లు అనారోగ్యం పాలవుతున్నారు వర్షాకాలం నీళ్లు ని ల్వ ఉండటం వల్ల ప్రజలు అనేక కొత్త రోగాల బారినప డి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువు రు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు గ్రామ సర్పంచ్ గ్రామాల్లో పారిశుధ్యం పై కనీసం అంటూ చూ డటం లేదని పలు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కనీసం ఈ మధ్యకాలంలో బీజింగ్ పిచికారి చేసిన దా కా లు కూడా లేవన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలు రోగాలు పాలు అవ్వకుండా ప్రజలు సురక్షితంగా నివసించేలా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

# మానవ అక్రమ రవాణా నిరోధం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి




గుంటూరు,ప్రజా పాలన ప్రతినిధి జూలై 25: మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి అందరూ సమాజంలోని ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి అని రాష్ట్ర అక్రమ రవాణా నిరోధక యూనిట్స్ మరియు మహిళా రక్షణ విభాగం సి.ఐ.డి. ఎస్.పి కె.జి.వి. సరిత పిలుపునిచ్చారు. డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మానవ అక్రమ రవాణా అవతరించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మానవ అక్రమ రవాణా ద్వారా తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, అమాయకులు జీవితాలు బలి అవుతున్నాయని సి.ఐ.డి. ఎస్.పి సరిత ఆవేదన వ్యక్తం చేసారు.మంగళవారం గుంటూరు సి.ఐ.డి. ప్రాంతీయ కార్యాలయం లో నెల 30 వ తేదిన జరగనున్న లిప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలి పురస్కరించుకొని విముక్తి, హెల్ప్ సంస్థలు రూపొందించిన ప్రచార గోడ పత్రికను సి.ఐ.డి. ఎస్.పి సరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సరిత మాట్లడుతూ మానవ అక్రమ రవాణా నుండి కాపాడబడిన బాధితులను వివక్షకు గురి చేయకుండా, వారు తిరిగి మరో సారి అక్రమ రవాణా కు గురికాకుండా ఉండేందుకు వారికి రాష్ట్ర పభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలు వారికీ అందేలా కృషి చేయాలని ఆమె స్వచంద సంస్థలకు సూచించారు. బాధితుల సమస్యలను, అనుభవాలను ఆకళింపు చేసుకోవడం ద్వారా మానవ అక్రమ రవాణా ఎలా అరికట్టాలి అని చర్చించు కొని సరైన ప్రణాళికను రూపొందించుకోవాల్సిన అవసరముందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ వి. భాస్కర్, విముక్తి సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు అపూర్వ, నాయకులు లావణ్య, దుర్గ, నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# మణిపూర్ మహిళలపై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి :-సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా

కారంపూడి.. జులై25..ప్రజాపాలన.. ప్రతినిధి.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా పల్నాడు జిల్లా కారంపూడి లో సిపిఐ ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనపై ర్యాలీ మరియు రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. మే 4వ తారీఖున జరిగినటువంటి ఈ సంఘటన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం కారణం ఏమిటని సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం మణిపూర్లో రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టి రానున్న ఎలక్షన్లలో లబ్ధి పొందటానికి ఈ కార్యక్రమం చేసిందని ఆయన అన్నారు .మే 4వ తారీఖున జరిగినటువంటి అల్లర్లు అత్యాచారాలు గత పది రోజుల వరకు కూడా బయటికి రాకుండా ఇంటర్నెట్ ని తీసేసి ఎవరికీ తెలియకుండా చేయడం కోసం అక్కడ బిజెపి ప్రభుత్వం చేస్తున్న డ్రామా అని ఆయన అన్నారు .తరువాత సోషల్ మీడియాలో ఈ మొత్తం కూడా వైరలైన తర్వాత ఎక్కడి వాళ్ళు అక్కడ మణిపూర్ ఘటనపై స్పందించడం జరిగింది కానీ నరేంద్ర మోడీ ఇప్పటివరకు కూడా ఈ ఘటనపై పార్లమెంట్లో ఎటువంటి చర్చ జరగకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉండటాన్ని అందరూ తప్పుపట్టారు .కేవలం రాజకీయ స్వార్థం కోసం ఈ బీజేపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలు అకృత్యాలుమానభంగాలు వీటన్నిటికీ కూడా మోడీ ప్రభుత్వం బాధ్యత వహించి వెంటనే మణిపూర్ సీఎం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు .మణిపూర్ లో మహిళలను వివస్త్రలను చేసి నడి బజారులో ఈడ్చుకుంటూ వెళ్లి అత్యాచారం చేసి వాళ్లని చంపడం జరిగింది ఇంత జరుగుతున్నా నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలో విహారాలు చేస్తూ మణిపూర్ లో జరిగిన ఘటన తెలియదు అన్నట్టుగా వ్యవహరించడం సిగ్గుమాలిన పని అని ఆయన అన్నారు ఇప్పటికైనా నరేంద్ర మోడీ మణిపూర్ ఘటనను సీరియస్గా తీసుకొని అక్కడ అత్యాచారం కాబడ్డ మహిళలకు న్యాయం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు కొదమగుండ్ల కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి మహిళా సమైక్య నాయకురాలు ఏకే నాగమణి గాలం శ్రీను సుభాని ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు నక్క పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.





## పవర్ స్టార్ బ్లాక్ బస్టర్ మూవీ కి పాతికేళ్ళు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తొలిసారిగా ఏ. కరుణాకరన్ దర్శకుడిగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన మూవీ తొలిప్రేమ. కీర్తి రెడ్డి హీరోయిన్ గా నటించిన ఈ మూవీకి దేవా సంగీతం అందించగా ఎస్ ఎస్ సి ఆర్ట్స్ బ్యానర్ పై జివిజి రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. 1998 జులై 24న రిలీజ్ అయిన యూత్ఫుల్ లవ్ స్టోరీ తొలిప్రేమ అప్పట్లో పెద్ద విజయం అందుకుని యువతలో పవన్ కళ్యాణ్ కి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది.ఆ విధంగా పవర్ఫుల్ బ్లాక్ బస్టర్ కొట్టిన తొలిప్రేమ రిలీజ్ అయి నేటికి సరిగ్గా పాతికేళ్ళు పూర్తి అవడంతో పలువురు పవర్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియా మాధ్యమాల్లో తమ అభిమాన హీరో పవన్ కి అలానే తొలిప్రేమ టీమ్ కి ప్రత్యేకంగా శుభాభినందనలు తెలియచేస్తున్నారు. నర్రా వెంకటేశ్వరరావు, నగేష్, సంగీత, వాసుకి, వేణుమాధవ్, ఆలీ తదితరులు ఈ మూవీలో కీలక పాత్రలు పోషించగా వై మహీధర్, చోట కె నాయుడు కెమెరా మ్యాన్స్ గా వ్యవహరించారు.

## ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ మల్టీస్టారర్ ?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరోపక్క ఈ సినిమా గురించి ఏదొక రూమర్ వినిపిస్తూనే ఉంది. తాజాగా మరో కొత్త రూమర్ వైరల్ అవుతుంది. ఈ సినిమా మల్టీస్టారర్ అని.. ఎన్టీఆర్ తో పాటు మరో పాన్ ఇండియా స్టార్ కూడా ఈ సినిమాలో నటిస్తాడని.. అలాగే ప్రశాంత్ నీల్ ఈ సినిమాని రెండు పార్ట్స్ గా తీస్తున్నాడని తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఎంత నిజం ఉందో తెలియదు. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన ప్రియాంక చోప్రా నటించబోతుంది అంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. నిజానికి ఈ సినిమాకి సంబంధించి ఇంకా నటీనటుల ఎంపిక జరగలేదు. కాకపోతే.. ఈ సినిమా దర్శకుడు ప్రశాంత్ నీల్ రాసిన కథలో హీరోయిన్ పాత్ర చాలా కీలకం అని.. అందుకే ఆ పాత్రలో స్టార్ హీరోయిన్నే తీసుకోనున్నాడు. ఇక ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కోసం ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్ రాశారట. ఇండియా – పాక్ బోర్డర్ నేపథ్యంలో సాగే అడ్వెంచర్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.

## బుచ్చిబాబు – చరణ్.. రిలీజ్ ఎప్పుడంటే..




ఇక మొత్తానికి బుచ్చిబాబు అయితే అనుకున్న కథను పర్ఫెక్ట్ గా స్క్రిప్ట్ తో సహా రెడీ చేసుకున్నాడు. దాదాపు షూటింగ్ కు సంబంధించిన ప్లానింగ్ కూడా రెడీ అయింది. ప్రస్తుతం నటీనటులను ఫైనల్ చేసే పనిలో దర్శకుడు బిజీగా ఉన్నాడు. ఉప్పెన సినిమాతో 100 కోట్ల మార్కెట్ ను సంపాదించిన దర్శకుడు బుచ్చిబాబు ఆ తర్వాత మైత్రి మూవీ మేకర్స్ నుంచే చాలా రకాల ఆఫర్స్ అందుకున్నాడు. అతను అనుకుంటే మరొక రెండు సినిమాలు ఈపాటికి పూర్తిచేజ్ చాన్స్ అయితే ఉండేది. కానీ ఆ లా కాకుండా బుచ్చిబాబు నెక్స్ట్ సినిమాను అగ్ర హీరో తోనే చేయాలని చాలా బలంగా ఫిక్స్ అయ్యాడు. జూనియర్ ఎన్టీఆర్ తో చాలా రోజుల పాటు చర్చలు జరిపాడు. కానీ ఆ కథ ఫిక్స్ కాలేదు. ఇక మొత్తానికి రామ్ చరణ్ తోనే మరోసారి చర్చలు జరిపి గ్రీన్ సిగ్నల్ అందుకున్నాడు. ఇక కథ బాగా నచ్చడంతో రామ్ చరణ్ తేజ్ కూడా ఎక్కువ సమయం తీసుకోకుండా వీలైనంత త్వరగా రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టాలి అని అనుకున్నాడు. RC 16 అనే వర్కింగ్ టైటిల్ తో సినిమా పనులను కొనసాగించనున్నారు. కానీ మధ్యలో గేమ్ చెంజర్ సినిమా కారణంగా రామ్ చరణ్ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఎందుకంటే బుచ్చిబాబు సెట్ చేసుకున్న కథ ప్రకారం సరికొత్త బాడీ లాంగ్వేజ్ తో పాటు గెటప్ కూడా మార్చాల్సి ఉందట. కాబట్టి హెయిర్ స్టైల్ తో పాటు ఫిట్నెస్ విషయంలో కూడా మార్పులు చేయడం కోసం మరికొంత సమయం అయితే తీసుకున్నారు. ఇక మొత్తానికి బుచ్చిబాబు అయితే అనుకున్న కథను పర్ఫెక్ట్ గా స్క్రిప్ట్ తో సహా రెడీ చేసుకున్నాడు. దాదాపు షూటింగ్ కు సంబంధించిన ప్లానింగ్ కూడా రెడీ అయింది. ప్రస్తుతం నటీనటులను ఫైనల్ చేసే పనిలో దర్శకుడు బిజీగా ఉన్నాడు. ఇక రెండు నెలలపాటు సినిమాపై వర్క్ షాప్ కూడా నిర్వహించాలి అని దర్శకుడు ఫిక్స్ అయ్యాడు. అయితే రెగ్యులర్ షూటింగ్ మాత్రం ఈ ఏడాది డిసెంబర్లో మొదలు పెట్టాలని చూస్తున్నారు. ఆలోపు రామ్ చరణ్ తేజ్ గేమ్ చెంజర్ సినిమా పనులన్నీ కూడా ఫినిష్ చేసుకోవాలని ఆలోచిస్తున్నాడు. ఇక RC 16 సినిమా షూటింగ్ కోసమే దాదాపు ఏడాది పాటు సమయం పట్టే అవకాశం ఉంది. ఇక సినిమా విడుదల అనేది వచ్చే ఏడాది ఉండకపోవచ్చు. 2025 లోనే RC16 ని థియేటర్ల లోకి తీసుకువచ్చే అవకాశం అయితే ఉంది. ఇక విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమా కథ ఉండబోతోంది. సీనియర్ నటి లయ ఒక ముఖ్యమైన పాత్రలో నటించనుందని సమాచారం.

## ఓవర్సీస్ లో "ఓజి" కి డబుల్ మార్జిన్ డీల్!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా అలాగే సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "ఓజి". మరి ఈ చిత్రాన్ని మేకర్స్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ చేస్తుండగా ఈ సినిమా ఓవర్సీస్ డీల్ కి సంబంధించి క్రేజీ బజ్ అయితే ఇప్పుడు తెలుస్తుంది. దీనితో ఈ భారీ చిత్రానికి పవన్ గత సినిమా "భీమ్లా నాయక్" కన్నా డబుల్ మార్జిన్ తో భారీ అఫర్ వచ్చినట్టుగా తెలుస్తుంది.మరి భీమ్లా నాయక్ కి అప్పుడు 9 కోట్ల మేర డీల్ జరిగితే ఓజి కి ఇప్పుడు ఏకంగా 18 కోట్ల మాసివ్ డీల్ తో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ దక్కించుకున్నట్టుగా తెలుస్తుంది. మరి ఇది చాలా ఏళ్ల తర్వాత పవన్ నుంచి డైరెక్ట్ చిత్రం కావడంతో ఈ రేంజ్ డీల్ వచ్చినట్టుగా తెలుస్తుంది. ఇక ఈ భారీ చిత్రంలో అర్జున్ దాస్, శ్రేయ రెడ్డి, ఇమ్రాన్ హాష్మీ లాంటి బిగ్గెస్ట్ స్టార్స్ నటిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## హాస్టల్ పిల్లలు కోరుకుంటే.. మరో కాంతార!




ఒకప్పుడు సౌత్ సినిమా అంటే తెలుగు.. తమిళ సినిమాలు మాత్రమే గుర్తుకు వచ్చేవి. బూతు సినిమాల ఇండస్ట్రీగా మలయాళ సినిమా ఇండస్ట్రీకి పేరు ఉండేది. కన్నడ సినిమా ఇండస్ట్రీ పరిధి మాత్రం చాలా చాలా తక్కువగా ఉండేది. అలాంటి కన్నడ సినిమా ఇండస్ట్రీ ఇప్పుడు పాన్ ఇండియా స్థాయి సినిమాలను అందిస్తూ.. ప్రతిభావంతులైన నటీ నటులను సాంకేతిక నిపుణులను అందిస్తున్న విషయం తెల్సిందే. కన్నడ సినిమా స్థాయి కేజీఎఫ్ తో బయటకు వచ్చింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ 2 తో వెయ్యి కోట్ల రూపాయలకు పైగా వసూళ్ళు సాధించడంతో పాన్ ఇండియా ప్రేక్షకులు.. ఫిల్మ్ మేకర్స్ కన్నడ సినిమాల వైపు చూడటం మొదలైంది. కేజీఎఫ్ తో పాటు కాంతార.. కిరిక్ పార్టీ... చార్లీ 777 వంటి చిత్రాలు కూడా కన్నడ సినిమా స్థాయిని మరింత పెంచాయి అనడంలో సందేహం లేదు. ఇప్పుడు కన్నడ పరిశ్రమ వైపు అందరు చూసే విధంగా 'హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే' సినిమా చేస్తోంది. లో బడ్జెట్ మూవీగా రూపొందిన ఈ సినిమా కంటెంట్ నచ్చి ప్రముఖ స్టార్ రక్షిత్ శెట్టి సమర్పించేందుకు ముందుకు వచ్చాడు.. అంతే కాకుండా కొన్ని నిమిషాల పాటు సినిమాలో కనిపించాడు. మొన్న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే సినిమా కు కన్నడ నాట పాజిటివ్ టాక్ దక్కింది. మొదటి రోజు తో పోల్చితే రెండవ రోజు కలెక్షన్స్ ఎక్కువగా నమోదు అయ్యాయి. అలా రోజు రోజు వసూళ్లు పెరుగుతూనే ఉన్నాయి. యూత్ ను బాగా కట్టి పడేస్తున్న కంటెంట్ ఉన్న ఈ సినిమా భారీ వసూళ్ల దిశగా అడుగులు వేస్తోంది. మావా ముఖానికి అండర్వేర్ వేసుకున్నావ్? హాస్టల్ హుడుగురు బేకాగిద్దరే అంటే తెలుగు లో హాస్టల్ పిల్లలు కోరుకుంటే అని అర్థం. నితిన్ కృష్ణమూర్తి అనే వ్యక్తి దర్శకుడిగా పరిచయం అయ్యాడు. హాస్టల్ లో ఉండే కుర్రాళ్ల మధ్య సాగే క్రైమ్ కామెడీ కథ ఇది. హాస్టల్ లోని ఒక రూమ్ లో అయిదుగురు ఉంటారు. వారిలో ఒకడికి షార్ట్ ఫిల్మ్ తీయాలని కోరిక. కానీ పరీక్షలు ఉండటం వల్ల మిగిలిన వారు అందుకు అంగీకరించరు. ఆ సమయంలోనే హాస్టల్ వార్డెన్ చనిపోతాడు. తన చావుకు ఆ అయిదుగురు కారణం అంటూ సూసైడ్ నోట్ రాస్తాడు. దాంతో షాక్ అయిన ఆ అయిదుగురు ఏం చేస్తారు.. అసలు ఆ వార్డెన్ ఎందుకు చనిపోయాడు... వీళ్లు కారణం అంటూ సూసైడ్ నోట్ ఎందుకు ఉంది అనేది స్క్రీన్ ప్లే ను చాలా సరదాగా నడిపించారు. ఉర్ఫీ కథ.. స్క్రీన్ ప్లే యూనివర్శల్ సబ్జెక్ట్. ఏ భాషలో అయినా కచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక త్వరలోనే ఈ సినిమా అన్ని భాషల్లో కూడా వచ్చే అవకాశాలు కనిపిస్తుంది. కాంతార మాదిరిగా ఈ సినిమా డబ్బింగ్ అయ్యి అన్ని భాషల్లో వినోదాన్ని పంచుతుందా లేదంటే రీమేక్ అవ్వబోతుందా అనేది చూడాలి. మొత్తానికి కన్నడ సినిమా పరిశ్రమలో మరో కాంతార అంటూ ఈ సినిమా గురించి పాన్ ఇండియా రేంజ్ లో ప్రచారం జరుగుతోంది.

## ఐఐటీ ఖరగ్ పూర్ స్టార్ ఇప్పుడు కామెడీ స్టార్



దేశంలోనే అత్యున్నత ఐఐటీ గా పేరున్న ఐఐటీ ఖరగ్ పూర్ నుండి డిగ్రీ పొంది నెల నెల లక్షల రూపాయల సంపాదన కలిగిన వ్యక్తి సినిమా ఇండస్ట్రీకి వచ్చాడు అంటే ఆశ్చర్యం కలగక మానదు. సినిమా ఇండస్ట్రీ గురించి ఒకప్పుడు ఒక టాక్ ఉండేది... అదేంటి అంటే చదువు ఎక్కువగా రాని వారు... బాగా డబ్బు ఉన్న వారు మాత్రమే సినిమా ఇండస్ట్రీ వైపు అడుగులు వేసే వారు. సినిమా ఇండస్ట్రీలో రాణించిన వారిలో తక్కువ చదువుకున్న వారే ఎక్కువ మంది ఉండటం వల్ల చాలా మంది అది వాస్తవం అనుకుంటారు. కానీ చాలా మంది బాగా చదువుకున్న వారు కూడా ఇండస్ట్రీ లో ఉన్నారు. ముఖ్యంగా దర్శకుల్లో బాగా చదువుకున్న విద్యావంతులు ఉన్న విషయం తెల్సిందే. నటీ నటుల్లో కొంత మంది సరిగా చదువుకోని వారు ఉంటే.. కొంత మంది చదువుకున్న వారు ఉంటారు. దేశంలోనే అత్యున్నత ఐఐటీ గా పేరున్న ఐఐటీ ఖరగ్ పూర్ నుండి డిగ్రీ పొంది నెల నెల లక్షల రూపాయల సంపాదన కలిగిన వ్యక్తి సినిమా ఇండస్ట్రీకి వచ్చాడు అంటే ఆశ్చర్యం కలగక మానదు. లక్షల ఉద్యోగం వదిలి హీరోగానో... ఏ డైరెక్టర్ గానే ఎంట్రీ ఇస్తే పర్వాలేదు కానీ ఒక కమెడియన్ గా ఎంట్రీ ఇవ్వడం అందరికీ షాకింగ్ గా ఉంది. ఆ ఐఐటీ ఖరగ్ పూర్ స్టార్ విషయానికి వస్తే బిశ్వ కళ్యాణ్ రాత్. ఇతడు 2012 సంవత్సరంలో ఐఐటీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కొన్నాళ్లు భారీ మొత్తంలో సాలరీ తీసుకుంటూ సాఫ్ట్వేర్ ఉద్యోగంను చేశాడు. కానీ అతడికి కామెడీ పై ఆసక్తితో ఉద్యోగం వదిలేశాడు. కన్నన్ గిల్ ను కలిసిన తర్వాత 2014 లో ఉద్యోగాన్ని వదిలేసి కామెడీ కార్యక్రమాలపై దృష్టి పెట్టాడు. స్టాండప్ కామెడీ చేయడం ద్వారా ట్రెండ్ సెట్ చేశాడు. సినిమాల్లో నటిస్తూ... సిరీస్ ల్లో నటిస్తూ స్టార్ కమెడియన్ గా మారాడు. లక్షల జీతం వచ్చే ఉద్యోగాన్ని వదిలేసి ఎలా ఇండస్ట్రీకి వెళ్తావు అని ప్రశ్నించిన వారికి సమాధానం ఇచ్చాడు. ఒకప్పుడు బిశ్వ కళ్యాణ్ రాత్ ఆస్తి 15 నుండి 20 లక్షల రూపాయలు ఉండేది. కానీ ఇప్పుడు ఇతగాడి ఆస్తి కోటి రూపాయలకు చేరుకుంది. ఈ మధ్య కాలంలో యూట్యూబ్ ద్వారా బాగా పాపులారిటీని సొంతం చేసుకోవడంతో పాటు స్టేజ్ షో లు చేసిస్తూ మంచి ఇమేజ్ ను రాబట్టుకున్నాడు. అందుకే ఇప్పుడు కామెడీ స్టార్ గా నిలిచి పోయాడు. ఐఐటీ ఖరగ్ పూర్ స్టార్ కాస్త ఇప్పుడు కామెడీ స్టార్ అవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించడంతో పాటు అతడి పట్టుదలకు.. అతని పై అతనికి ఉన్న నమ్మకంకు హ్యాట్సాప్ చెప్పకుండా ఉండలేం.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.